ఈనాడు
పశ్చిమగోదావరి
ఆదివారం సెప్టెంబరు 29, 2024



ఆగని అక్రమ కనెక్షన్లు

భీమవరం పట్టణం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:

● భీమవరం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఓ ఇంటి యజమానికి కుళాయిని అనధికారికంగా ఏర్పాటు చేశారు. ఇందుకు వైకాపా స్థానిక నాయకుడొకరు చక్రం తిప్పారు. పురపాలక సంఘం అనుమతులు ఏమీ తీసుకోనవసరం లేదంటూ ఆ యజమాని నుంచి రూ.20 వేలు తీసుకుని కుళాయిని ఏర్పాటు చేయించారు. ఆ కనెక్షన్‌కు బిల్లు వేయించుకునేందుకు వెళ్తే.. అనుమతులు ఎవరు ఇచ్చారంటూ అధికారులు అడుగుతుంటే సమాధానం చెప్పలేకపోతున్నారు.

● పాలకొల్లులో గతంలో కొందరు అనధికారికంగా పైపు కనెక్షన్లు తీసుకున్నారు. ఇప్పుడు వాటిని అధికారికం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. అప్పట్లో వైకాపా నాయకుల మాటే చెల్లడంతో అనుమతులు జోలికి వెళ్లకుండా ఎంతోకొంత చేయి తడిపి కుళాయిలు బిగించుకున్నారు. ఇలాంటివి తాడేపల్లిగూడెం, తణుకు, ఆకివీడు, నరసాపురం తదితర పట్టణాల్లో ఉన్నాయి.

పట్టణాల్లో అనధికారిక కుళాయి కనెక్షన్లు అధికమయ్యాయి. ఏ అనుమతి లేకుండా అడ్డగోలుగా రహదారులు తవ్వేసి మరీ అక్రమ కనెక్షన్లను గత వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసుకున్నారు. రూ.లక్ష వ్యయంతో నిర్మించిన సిమెంటు రహదారులను తవ్వి వదిలేశారు. కొందరు సిబ్బంది కూడా ఇందుకు వంతపాడారు. లెక్కల్లోలేని కుళాయిలు రాజమహేంద్రవరం పురపాలక ప్రాంతీయ పరిధిలో 7,711 ఉన్నట్లుగా రెండున్నరేళ్ల క్రితం గుర్తించారు. ఈ ఏడాది ఆరంభంలో ఎన్నికల కోడ్‌ అమల్లో ఉండడంతో అధికారులు ఉండగా ఆ సంఖ్య కాస్తా రెండురెట్లు దాటించేసినట్లు తెలుస్తోంది.

యథేచ్ఛగా నీటి చౌర్యం

వందల సంఖ్యలో అక్రమంగా

గత ప్రభుత్వ హయాంలో పలు పట్టణాల్లో వందల సంఖ్యలో అక్రమ కుళాయి కనెక్షన్లు బిగించారు. జంగారెడ్డిగూడెం, భీమవరం, నరసాపురం తదితర పట్టణాల్లో రెండేళ్ల క్రితమే ఒక్కోచోట 250 నుంచి 400కు పైగా అక్రమంగా కుళాయిలు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఎన్నికలు సమీపించడంతో ఆ సంఖ్య రెట్టింపైంది. మళ్లీ మనదే అధికారమంటూ స్థానిక నాయకులు కొందరు వారికి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం అక్రమానికి హద్దులేకుండా చేసింది.

వివరాలు సేకరిస్తాం

పట్టణాల వారీగా అక్రమ కుళాయి కనెక్షన్ల వివరాలు తీసుకుంటానని పురపాలక రాజమహేంద్రవరం ఆర్డీ సీహెచ్‌ నాగనరసింహారావు 'న్యూస్‌టుడే'తో అన్నారు. అనుమతులులేకుండా నీటిని వాడుకుంటే పురపాలక చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మీటర్లు లేకుండానే..

గృహావసరానికంటూ కుళాయి కనెక్షన్లు తీసుకుని ఇతరత్రా అవసరాలకు నీటిని వాడేసుకునేవారు అధికమయ్యారు. బహుళ అంతస్తులు, హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపార సంస్థలు, థియేటర్లు, విద్యాలయాలు, భోజనశాలలకు నీటి సరఫరా చేసే సందర్భంలో నీటి మీటర్లు తప్పక వినియోగించాలి. ప్రతి 1000 లీటర్ల నీటి వినియోగానికి ఆయా పట్టణాల్లో నిర్దేశించినట్లుగా రుసుము వసూలు చేయాలి. జిల్లాలోని పలు పట్టణాల్లో పరిశీలిస్తే మీటర్లు ఏర్పాటు చేయకుండానే నీటిచౌర్యం చేస్తున్నారు. భీమవరంలో 18,720కిపైగా కుళాయి కనెక్షన్లు ఉండగా గృహేతర అవసరాలకు వినియోగించే కనెక్షన్లు 710 మాత్రమే ఉన్నాయి. వాటికి ఏర్పాటు చేసిన మీటర్లు చాలాచోట్ల పనిచేయవు.

ఇసుక అక్రమ రవాణా కట్టడికి చర్యలు : జేసీ

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని సముద్ర తీరప్రాంతం, గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా కట్టడికి సంయుక్త కలెక్టర్‌ రాహుల్‌కుమార్‌రెడ్డి చర్యలు చేపట్టారు. బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన జేసీ తీరంలో ఇసుక రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని మొగల్తూరు, నరసాపురం తహసీల్దార్లను ఆదేశించారు.

ఉంగుటూరు రైల్వే గేటు మూత


ఉంగుటూరు, న్యూస్‌టుడే: అత్యవసర ట్రాక్‌ మరమ్మతుల నిమిత్తం ఉంగుటూరు రైల్వే గేటును శనివారం నుంచి తాత్కాలికంగా మూసి వేశామని తాడేపల్లిగూడెం రైల్వే సీనియర్‌ ఇంజినీర్‌ ఎస్‌వీకే వర్మ తెలిపారు. వచ్చేనెల 5వ తేదీ వరకు గేటు మూసి ఉంటుందన్నారు.

బదిలీల్లో భారీగా దండుకున్నారు

రిజిస్ట్రేషన్‌ శాఖలో పెద్ద ఎత్తున వసూళ్లు

ఉమ్మడి పశ్చిమలో తాజాగా ముగిసిన బదిలీల్లో భారీగా అవకతవకలు జరిగాయి. చాలా శాఖల్లో అధికారులు చక్రం తిప్పారు. నచ్చిన చోటికి పంపించాలంటే..ఉన్నచోటే ఉంచేందుకు ఉద్యోగుల నుంచి భారీగా దండుకున్నారు. రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ.. ఇలా చాలా శాఖల్లో బదిలీల పేరుతో పెద్ద ఎత్తున వసూళ్లు చేశారు.

ఈనాడు, ఏలూరు, న్యూస్‌టుడే- భీమవరం అర్బన్‌



● ఏలూరు జిల్లాలోని ఓ ప్రధాన ప్రాంతంలో సబ్‌ రిజిస్ట్రార్‌ స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. అందరూ నాయకుల సిఫార్సు లేఖలు తెచ్చారు. దీంతో ఓ రాష్ట్రస్థాయి అధికారి దగ్గర పంచాయితీ జరిగింది. అందరితో మాట్లాడి ఎక్కువ ముడుపులిచ్చిన ఓ అధికారికి స్థానం కట్టబెట్టారు.

● పెంటపాడు మండలానికి చెందిన ఓ కార్యదర్శి అనారోగ్య కారణాలతో బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం వైద్యపత్రాలు కూడా ఆమె సమర్పించారు. కౌన్సెలింగ్‌ సమయంలో బదిలీ కావాలంటే ఖర్చవుతుందని డీపీవో కార్యాలయంలో ఓ ఉద్యోగి బేరంపెట్టారు. నాకు అన్ని అర్హతలు ఉన్నాయంటూ ఆమె అధికారి ఆదేశించినా చెల్లలేదు. దీంతో ఆమె కోరుకున్న స్థానంలో పని చేస్తోన్న కార్యదర్శి దగ్గర బేరం పెట్టారు. డబ్బులు ఇస్తే నువ్వే కొనసాగుతావ్‌ లేదంటే... ఇప్పటికే ఓ మహిళ దరఖాస్తు చేసుకున్నారని.. నీ స్థానంలోకి ఆమెను బదిలీ చేస్తామని చెప్పారు. దీంతో కంగారు పడి అతను రూ.30 వేలు ముట్టజెప్పారు.

ఏలూరు రేంజ్‌ పరిధిలోని ఉమ్మడి తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల్లో సబ్‌రిజిస్ట్రార్, సీనియర్‌ సహాయకులు బదిలీల ప్రక్రియ ఏలూరులోనే నిర్వహించారు. కౌన్సెలింగ్‌ సమయంలోనే కొందరు తమకు నచ్చిన స్థానం ఇవ్వలేదని..అధికారులతో వాగ్వాదానికి దిగారు. బదిలీల ప్రక్రియపై అనేక ఆరోపణలు చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 27 సబ్‌రిజిస్ట్రార్‌ పోస్టులున్నాయి. వీటిలో కొన్ని ప్రధాన ప్రాంతాలకు బదిలీపై వెళ్లేందుకు కొందరు భారీగా ముడుపులు సమర్పించారు.

ఆ రెండు శాఖల్లో దందా

రెవెన్యూ, పంచాయతీరాజ్‌ శాఖలో బదిలీలకు భారీగా వసూలు చేశారు. పంచాయతీరాజ్‌ శాఖలో ఓ అధికారి ముడుపులతో గల్లాపెట్టె నింపుకొని తాజాగా బదిలీపై వెళ్లిపోయారు. పంచాయతీ, సచివాలయ కార్యదర్శుల బదిలీల్లో కౌన్సెలింగ్‌లో ఆయనే స్వయంగా బేరాలు మాట్లాడారు. అన్ని అర్హతలున్నా..నాయకుల సిఫార్సు లేఖలున్నా ఆయన పట్టించుకోలేదు. పని జరగాలంటే చెయ్యి తడపాల్సిందే అన్నట్లు ఒక్కో బదిలీకి రూ.20-30వేల వరకు వసూలు చేశారు. రెవెన్యూ పరిధిలో డీటీలు, తహసీల్దార్, వీఆర్వో ఉద్యోగాల విషయంలో నరసాపురంలో భారీగా వసూళ్లు జరిగినట్లు తెలిసింది.

జారుకుంటున్న అక్రమార్కులు

భీమవరం పురపాలికలోని కీలక శాఖలో అధికారి గత అయిదేళ్లు వైకాపా భక్తుడిలా పని చేశారు. స్థానిక నేతల అండతో భారీగా వెనకేసుకున్నారు. కుంభకోణాలన్నీ బయట పడతాయన్న ఉద్దేశంతో దాదాపు రూ.5 లక్షలు ఖర్చు పెట్టి విశాఖకు బదిలీ చేయించుకున్నారు. ఇలా ఉమ్మడి జిల్లాలో అన్ని శాఖల్లో అక్రమాలకు పాల్పడిన అధికారులున్నారు. అప్పటి నేతల మాటలు నెత్తిన పెట్టుకుని ఊరేగారు. ప్రభుత్వం మారటంతో వేటు తప్పదనుకున్న తరుణంలో బదిలీల జాతర వచ్చింది. సందట్లో సడేమియా అన్నట్లు చాలా మంది భారీగా ఖర్చుపెట్టి జారుకున్నారు.

నిర్లక్ష్యపు చెర వీడాలి

భవనం అందుబాటులోకి రావాలి

మార్టేరు, పెనుగొండ, న్యూస్‌టుడే: రైతు భరోసా కేంద్రాల ద్వారా అవసరమైన వైద్య సేవలతో పాటు పశువులకు ఉచితంగా మందులు అందిస్తామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పి చేతులెత్తేసింది. పెనుగొండలోని పశువైద్యశాఖ కార్యాలయ తీరే ఇందుకు నిదర్శనం. అయిదేళ్లుగా ఈ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది.



అసంపూర్తిగా పెనుగొండలోని పశువైద్య కార్యాలయ నిర్మాణం

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పశువుల రక్షణకు పలు పథకాలు అమలు చేసింది. మండలాల్లో పశువుల సంఖ్యను బట్టి రెండు మూడు మండలాలకు ఒక పశు వైద్యశాల ఏర్పాటుకు ప్రణాళిక రచించారు. ఆచంట నియోజకవర్గ పరిధిలో రూ.85 లక్షలతో పెనుగొండ పశు వైద్యశాఖ కార్యాలయ నిర్మాణం తలపెట్టారు. ఏడీ కార్యాలయంతో పాటు పశువులకు వైద్యం అందించే విధంగా 2019లో అప్పటి మంత్రి నారా లోకేశ్‌ దీనికి శంకుస్థాపన చేసి రూ.50 లక్షలు విడుదల చేశారు. రెండంతస్తుల భవనానికి మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు తలుపులు, కిటికీలు అమర్చి, రంగులు వేసి విద్యుద్దీకరణ పనులు పూర్తిచేయాలి. ప్రభుత్వం మారడంతో అయిదేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది. రూ.40 లక్షలు వెచ్చిస్తే పనులు పూర్తయ్యే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఇది అందుబాటులోకి వస్తే పెనుగొండ మండలంలోని 15 గ్రామాలతో పాటు చుట్టుపక్కల నాలుగు మండలాలకు సేవలందిస్తుంది.

దస్త్రాలకు భద్రత కరవు.. భవనం కింద అంతస్తులో దాణా, ఇతర సామగ్రి భద్రపర్చుకునే విధంగా, పై అంతస్తులో కార్యాలయ నిర్వహణ కోసం నిర్మాణం చేపట్టారు. ఉద్యోగులు, సిబ్బంది అరకొర వసతులతో కింది భాగంలో విధులు నిర్వహిస్తున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. తలుపులు, కిటికీలు లేకపోవడంతో కార్యాలయంలోని రికార్డులు, ఇతర పరికరాలు, సామగ్రికి రక్షణ లేకుండా పోయింది. వర్షాకాలంలో వైద్యులతో పాటు అటు రైతులు, పశువులకు సైతం నీడ కరవైంది. పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు ఎం.ప్రమీలారాణిని వివరణ కోరగా దీనిపై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

కొబ్బరి అధరహో!

☛ భారీగా పెరిగిన గిరాకీ ☛ వెయ్యి కాయలు రూ. 17 వేలు

☛ ఉమ్మడి జిల్లాలో కొబ్బరికి డిమాండ్‌ పెరిగింది. 2019 తర్వాత దాదాపు అయిదేళ్లలో ఎన్నడూ లేనంత రికార్డు స్థాయికి ధరలు పెరిగాయి. కేవలం 20 రోజుల వ్యవధిలోనే వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.13 వేల నుంచి రూ.17 వేలకు ఎగబాకింది. తగ్గిన దిగుబడులు పెరిగిన పెట్టుబడులతో దిగాలు చెందుతున్న కొబ్బరి రైతులు చాలా రోజుల తర్వాత గిట్టుబాటు ధరలు రావడంతో ఉత్సాహంగా దింపులు చేయిస్తూ, కాయలను మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పాలకొల్లు, యలమంచిలి, ఆచంట, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోనే కొబ్బరికి పెద్ద మార్కెట్‌గా పాలకొల్లు కొనసాగుతుంది. 2022-23 సమయంలో రోజుకు 25 నుంచి 30 లారీల సరకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతులయ్యేది. ప్రస్తుతం పెరిగిన ధరలతో రోజుకు 50కు పైగా లారీలు పాలకొల్లు నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతవుతున్నాయి. లారీకి 38 వేల నుంచి 40 వేల కొబ్బరికాయలు ఎగుమతి చేస్తుంటారు. ఈ లెక్కన ఒక్క పాలకొల్లు నుంచే నిత్యం 20 లక్షల కొబ్బరికాయల ఎగుమతి జరుగుతోంది. యలమంచిలి మండల కేంద్రం నుంచి రోజుకు 10 లారీల సరకు ఎగుమతి చేస్తున్నారు.



దిగుబడులు లేకనే..

ప్రకృతి వైపరీత్యాల కారణంగా తమిళనాడు, కేరళ, కర్ణాటకల్లో దిగుబడులు గణనీయంగా తగ్గడమే ధరలు పెరగడానికి కారణమని యలమంచిలికి చెందిన ప్రముఖ కొబ్బరి వ్యాపారి కాసా సత్య తెలిపారు. పెద్దసైజు వెయ్యింటికి రూ.17 వేలు, మధ్యరకం రూ.15 వేలు, చిన్నసైజు కాయలు రూ.13 వేలు ధర పలుకుతున్నాయన్నారు.

జిల్లా	కొబ్బరి విస్తీర్ణం (ఎకరాల్లో)	రైతులు
ఏలూరు	35,500	25,350
పశ్చిమ	14,000	9,800

ఎగుమతులిలా..

ఉమ్మడి జిల్లా నుంచి ఎక్కువగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ రాష్ట్రాలకు ఎగుమతులు జరుగుతుంటాయి. దసరా, దీపావళి సీజన్‌లో ఏటా ధర పెరుగుతుంది. ఈ ఏడాది సీజన్‌కు ముందే పెరగడంతో దీపావళి నాటికి వెయ్యింటి ధర రూ.20 వేలకు చేరవచ్చనే ఆశాభావం వ్యక్తమవుతుంది. ఎగుమతులు డీలా పడటంతో లక్షమందికి పైగా ఉన్న దింపు, ఒలుపు కార్మికులు ఉపాధి కోల్పోయారు. ప్రస్తుతం వీరికి చేతినిండా పని లభిస్తుంది.

గోదావరిలో పెరుగుతున్న నీటిమట్టం

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఎగువన గోదావరి తీర ప్రాంతంలో రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో నదిలో మళ్లీ నీటిమట్టం పెరుగుతోంది. వాగులు, వంకలు ద్వారా నీరు చేరుతుండటంతో స్వల్పంగా పెరుగుతున్నట్లు చెబుతున్నారు.

13 నుంచి తిరుకల్యాణోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆశ్వయుజ మాస తిరుకల్యాణోత్సవాలు అక్టోబరు 13 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఈవో ఎన్వీఎస్‌ఎన్‌ మూర్తి తెలిపారు. ఉత్సవాల సమయంలో స్వామివారి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలు ఉండవని పేర్కొన్నారు. స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలను చేయడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. రాత్రి 7గంటలకు గజ వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. 14న ధ్వజారోహణ, రాత్రి 9 గంటలకు శేష వాహనంపై గ్రామోత్సవం, 16న ఉదయం 7 గంటలకు సూర్య ప్రభ వాహనంపై గ్రామోత్సవం, రాత్రి 7కు ఎదుర్కోలు ఉత్సవం, 17న రాత్రి 8 గంటలకు స్వామివారి తిరుకల్యాణోత్సవం, వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం, 18న రాత్రి స్వామివారి రథోత్సవం, 19న ఉదయం చక్రస్నానం, రాత్రి శ్రీవారి ధ్వజా అవరోహణ, 20న ఉదయం చూర్ణోత్సవం, వసంతోత్సవం, రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పవళింపు సేవ చేయనున్నట్లు వెల్లడించారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రేడ్‌ 1, 2 పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఏలూరు కలెక్టర్‌ వెట్రిసెల్వి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 153 మంది కార్యదర్శులు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. అక్టోబరు 1న సామాజిక పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉన్నందున కార్యదర్శులను ఎప్పుడు రిలీవ్‌ చేస్తారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

పొడగంటిమయ్యా.. పురుషోత్తమా..!

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: చిన వేంకన్న కొలువైన ద్వారకాతిరుమల శేషాచలం శనివారం భక్తులతో పోటెత్తింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో తరలివచ్చి.. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. సామాన్య భక్తులు ఎక్కువ సమయం క్యూలలో వేచి ఉండాల్సి వచ్చింది. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూల ద్వారా దర్శనానికి అనుమతించారు.



భక్తులతో నిండిన శ్రీవారి దర్శన క్యూకాంప్లెక్స్

గృహ నిర్మాణాలు పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపు : కలెక్టర్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్‌ చదలవాడ నాగరాణి సూచించారు. 'మన ఇల్లు - మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా భీమవరంలోని విస్సాకోడేరు లేఅవుట్‌లో లబ్ధిదారులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. కలెక్టర్‌ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 2,558 గృహాలు రూఫ్‌ దశలో ఉన్నాయని.. వాటిని డిసెంబరు నాటికి, వివిధ దశల్లో ఉన్న 18,097 ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు. త్వరగా నిర్మాణాలు చేపడితే బిల్లులు సకాలంలో మంజూరవుతాయన్నారు. 2025 తర్వాత కేంద్రం నుంచి చెల్లింపులు నిలిచిపోతాయన్నారు. అవసరమైతే డీఆర్‌డీఏ ద్వారా రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్‌ యోజనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న పేదల గృహ నిర్మాణాలను వచ్చే మార్చికి పూర్తి చేయాలని ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. గృహ నిర్మాణ సంస్థ ఈఈ బి.వెంకటరమణ, ఏఈ సాంబశివరావు, పురపాలక కమిషనర్‌ కె.రామచంద్రారెడ్డి, ఎంఈ పి.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాణి

ఆబ్కారీలో సిఫార్సు లేఖల జోరు

మితిమీరుతున్న రాజకీయ జోక్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆబ్కారీ శాఖకు పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎస్‌ఈబీని రద్దు చేయడంతో పాటు ఇరు జిల్లాలకు ఆబ్కారీ స్టేషన్లు కేటాయించారు. ఆయా స్టేషన్లలో కొలువులకు తీవ్ర పోటీ నెలకొనడంతో నాయకుల సిఫార్సు లేఖలకు నజరానాలు చెల్లించుకోవాల్సిన పరిస్థితులు కొన్నిచోట్ల నెలకొన్నాయి. ఈ వ్యవహారంలో కొందరు ద్వితీయశ్రేణి నాయకులు, గతంలో వైకాపాతో అంటకాగిన మధ్యవర్తులు చక్రం తిప్పుతున్నారు.

అనుకూలమైనవారైతేనే.. ఏలూరు జిల్లాలో పోలవరం, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, కైకలూరు, ఏలూరు, భీమడోలు, నూజివీడు, పశ్చిమగోదావరిలో ఆకివీడు, భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురాల్లో ఆబ్కారీ స్టేషన్లు ఉన్నాయి. ఆయా స్టేషన్లకు సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు, ముగ్గురు హెడ్‌కానిస్టేబుళ్లు, 8 నుంచి 10 మంది చొప్పున సిబ్బంది, ఈఎస్‌టీఎఫ్‌ అధికారులను నియమిస్తారు. వీరి నియామకాలకు కొన్ని చోట్ల రాజకీయ జోక్యం మితిమీరినట్లు సమాచారం. మద్యం వ్యాపారం అనుకూలంగా సాగాలంటే సహకరించే అధికారులు, సిబ్బంది ఉంటేనే సాధ్యమనే యోచనతో సీఐ నుంచి సిబ్బంది వరకు అనుకూలమైనవారి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరోపక్క బాగా సొమ్ములొచ్చే స్టేషన్లలో పోస్టింగుల కోసం సిఫార్సు లేఖకు నజరానాను ఆయా నియోజకవర్గాల్లో ద్వితీయశ్రేణి నాయకులు, ముఖ్యనాయకుల అనుయాయులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

EENADU Classifieds

AGRI BUSINESS

"గోశాల గోవుల కోసం" వరిగడ్డి (ఎండుగడ్డి) కట్టలు 500 టన్నులు కొనబడును. వివరాలకు సంప్రదించండి సెల్. 7702542788, 9392752788.

ఆక్వాబేస్ గ్రూప్ ఉత్పాదనలు R.K FEEDS Golden Bay - Asian Aqua - AB Chemicals మేతలు మరియు మందుల తయారీదారులకు కావలసిన ముడిపదార్థములు, ప్రొబయోటిక్స్, గ్రోత్ ప్రమోటర్స్, శానిటైజర్సు, ఆక్సిజన్ ఉత్పత్తులు, మినరల్ సాల్ట్స్ మైక్రోమినరల్స్, ప్లాంక్టన్ ఉత్పత్తులు హెర్బల్ శానిటైజర్సు విదేశీ వైట్‌గట్ మందులు సరఫరా చేయబడును. మార్కెటింగ్ చేయుటకు స్టాఫ్ కావలెను. (ఆక్వాబేస్ గ్రూప్). Contact: 94935 27999.

నరసాపురం దగ్గర్లో 18 ఎకరాల రొయ్యల చెరువు కరెంటు, పైపులైన్ సౌకర్యాలతో లీజుకు ఇవ్వబడును.
Cont: 96520 55168

POULTRY

జంగారెడ్డిగూడెం దగ్గర సింగరాయపాలెంలో 33 వేలు కోళ్ళఫారం అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 98666 67341.

AUTO

VEHICLES FOR SALE

★2019 టాటా మోడల్ ఎక్స్‌ప్రెస్ బస్సు ★2020 అశోక్ లేలాండ్ స్లీపర్ (వెన్నెల) బ్యాంక్ వారి వేలం ద్వారా అమ్మబడును. వివరములకు ✆ 90301 61117.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

మార్టిగేజ్, ఆస్తులు, సెక్యూర్డ్ ప్రాపర్టీలకు , చిన్న పెద్ద మొత్తాలలో ఫైనాన్స్ చేయుటకు ఆర్థిక ఆసక్తి కలిగిన ఇన్వెస్టర్ /ఫైనాన్సియర్ కొరకు. Ph: 9642169934

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

WOOD

377 టేకుచెట్లు 3 అడుగుల నుండి 5 అడుగుల చుట్టు కొలత గల నాణ్యమైన టేకు చెట్లు అమ్మకమునకు కలవు. నూజివీడు Contact. ✆ 98484 70700.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

For Sale / అమ్మకము
మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నటువంటి AAC (లైట్ వెయిట్) బ్రిక్స్ ప్లాంట్ అమ్మకమునకు కలదు.
భూమి-1 ఎకరం,
కెపాసిటీ : 2000 బ్రిక్స్ (రోజుకు 2,000 బ్రిక్స్ వస్తాయి).
ఫ్యాక్టరీ షెడ్ - 125'X65' (8125 Sq.Ft),
125 KVA Generator,
ఆఫీసు రూమ్స్- 12X15-2,
వర్కర్స్ రూమ్స్- 10X10-3
అడ్రసు: విజయరాయి (గ్రా), పెదవేగి (మం), ఏలూరు జిల్లా
94400 79555
93475 96966

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

ఏలూరు మినీబైపాస్ K.K. రాజు గ్రీన్‌సిటీలో గ్రీన్‌స్పేస్ అపార్ట్‌మెంట్ నందు తూ॥ఫే॥ గల 2BHK లగ్జరీ ఫ్లాట్స్ (1461 SFT, 1323 SFT) అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. కబోర్డ్స్, హోమ్ ఆటోమిషన్. ✆ 95252 83848.

ఏలూరు R.R. పేట సుబ్బమ్మదేవి స్కూల్ దగ్గర Ravi plaza అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 94400 79555.

ఏలూరు తంగెళ్ళమూడి, మావయ్యగారితోట సూర్య కళ్యాణ మండపం ప్రక్కన పార్వతి ప్యారడైజ్ నందు 1200 Sft 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94401 88188, 95539 66666.

భీమవరం పట్టణం, సెయింట్ మేరీస్ స్కూల్ ప్రక్కన, STR ప్లాజా 3rd Floorలో 1500 Sft. East Facing 3 BHK Flat అమ్మకమునకు కలదు. Cont: 94 94 95 56 78.

HOUSE FOR SALE

337 Sq.yds East facing Independent house, Chanikyapuri colony 2nd street, Eluru Very near to Dmart and center. Contact: 9866086719.

ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్ దగ్గరలో మంచెం ఎస్టేట్స్ నందు 315 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ గల 3BHK ఇండిపెండెంట్ హౌస్ అన్ని వసతులతో అమ్మకము. ✆ 98483 60622.

ఏలూరు బీడీ కాలనీ క్రాంతినగర్‌లో ఉ॥ఫే॥లో 150 చదరపు గజాల్లో గల న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు రెండు అమ్మకమునకు కలవు. ✆ 90630 30268.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్‌రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్ / వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకం. ✆ 9948847689, 9553511126.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ॥గ॥, 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★ ★ ★కొవ్వూరు ఊరులో Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

LAND FOR SALE

Jangareddy Gudem, 45 Acres Land available for Sale/ Development with Palm oil Trees. Contact 7337335254.

Commercial Vacant Land Development in the extent of 0.98 Cents, NH Road, Sanivarapupeta, Eluru, West Godavari. West: NH 5 Bypass Road & Sabari Ashrama Seva Sangham. Ph: 7337335254.

Commercial Land Development to the extent of 3 Acre 31 Cents at R.S 12/1A, 12/1B & 12/1C, NH Road, Sanivarapupeta, Eluru. East: NH 5 Bypass Road & Sabari Ashrama Seva Sangham. Ph: 7337335254.

కోకో, కొబ్బరి, వరి, పామాయిలు తోటలు మరియు ఇండస్ట్రీయల్‌కు ఉపయోగపడే ల్యాండ్స్, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర॥ ✆ 62810 03074.

PLOT FOR SALE

Eluru, Vidya Nagar, Shanivarapupet, Plot No.13, 211 Sq.Yds Plot For Sale. North Facing. Contact: 9848109049

Jangareddy Gudem Town 3200 Square Yards for Sale/ Development. Contact 7337335254.

3000 Sq. Yds Plots for Sale at Thangellamudi Village, Eluru (M), Eluru Dt., Contact: 7337335254.

తాడేపల్లిగూడెం RTC డిపో వెనుక FCI కాలనీ రోడ్ నెం.6 ఎదురుగా లే-అవుట్లైన 300 చ.గ. E/W ప్లాట్లు అమ్మకము. రేటు గజం 24 వేలు ఫిక్స్. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ +91 951 560 7213, +181 4862 8509 (Whats App).

ఏలూరు కొత్తూరు రోడ్ సుబ్రహ్మణ్య కాలనీలో సన్‌సిటీ- 1 దగ్గర తూ.ఫే. 800 చ.గ.ల స్థలం అమ్మబడును. ✆ 98486 22992.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో ఈస్ట్‌ఫేస్ 158 గజాలు, సౌత్‌ఫేసింగ్ 7.5 గజాలు మొత్తం 165.5 గజాలు స్థలం అమ్మకము. ✆ 63093 70495, 77939 74822.

తణుకు, సజ్జాపురం, ఏపుకృష్ణమ్మ గుడి దగ్గర 48 గజాల వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మబడును. మరిన్ని వివరములకు: ✆ 81215 57299.

తాడేపల్లిగూడెం రేలంగి చిత్రమందిర్ కాంప్లెక్స్ వెనుక భాగ్యలక్ష్మి పేటలో శ్రీ కల్కిమూర్తి అపార్ట్‌మెంట్ దగ్గర 60 అ॥ రోడ్‌కు చేర్చి దు॥ఫే॥ 1380 చ॥గ॥ స్థలం అపార్ట్‌మెంట్స్, స్కూల్, కాలేజ్, హాస్పటల్, గొడౌన్స్‌కు అనువైనది అమ్మకం. సెల్: 98665 29233.

ఏలూరు వట్లూరు హౌసింగ్‌బోర్డ్ కాలనీలో 198 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. గజం 9500/- (నెగోషిబుల్). కాంటాక్ట్ : 86399 41614, 94902 91314.

ప.గో. జిల్లా ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీలో రెండు 250 గజాల స్థలాలు E/F అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్ ప్లీజ్. ✆ 9515666111.

ఏలూరు- తంగెళ్ళమూడి- లక్ష్మీనగర్‌లో JMJ స్కూల్ వెనుక 150 గజాలు తూర్పుఫేస్, తూర్పు, దక్షిణం రోడ్‌గల స్థలం అమ్మకము. ✆ 98664 27534.

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం పశువుల హాస్పటల్ ఎదురుగా కాలేజి రోడ్డులో తూర్పు, దక్షిణం రోడ్డు గల 12 1/2 సెంట్లు విడిగా గాని ఏక మొత్తముగా గాని అమ్మబడును. ✆ 88851 17288, 98480 31291.

పగోజి తణుకు నడిబొడ్డులో గ్రూప్ హౌస్‌లకి అనువైన 292 గజాల ఇళ్ల స్థలం రైల్వే స్టేషన్ రోడ్డుకి దగ్గరలో అమ్మకం డైరెక్ట్ ఓనర్ 8121460643, whatsapp 8333839898

జంగారెడ్డిగూడెం చిదంబరం హాస్పటల్ రోడ్‌లో నార్త్‌ఫేసింగ్ 350 గ॥, 240 గ॥ స్థలములు DLPO ఆఫీస్ వద్ద, రాజారావు గారి గొడౌన్ ప్రక్కన ఉత్తరం రోడ్‌గల 600 చ॥గ॥ అమ్మకం. ✆ 63051 85286.

భీమవరం నుండి పాలకొల్లు హైవే రోడ్డు ప్రక్కన, లంకలకోడేరు గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా గల వెంచర్లో ప్లాట్ అమ్మకానికి కలదు. Ph: 9000966096

ఏలూరు, విజయలక్ష్మి థియేటర్ ప్రక్కలైను, నాగేంద్ర కాలనీ, గవర్నమెంట్ స్కూల్ ప్రక్కన 310 చ॥గజాల తూర్పు, పడమర ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 93947 71115.

ఏలూరు- క్రాంతినగర్‌లో 300 గజాలు, పత్తేబాద- పెద్ద శివాలయం వెనుక, D. మార్ట్, సౌత్ ఇండియా దగ్గర, మరకావారి వీధిలో 278 గజాలు స్థలం అమ్మకము. ✆ 94414 11080.

స్థలము అమ్మకము
భీమవరం సింహాద్రి అప్పన్న గుడి నుండి కిరాణ మర్చంట్స్ పంక్షన్ హాల్‌కు వెళ్ళే 40 అడుగుల రోడ్‌ను ఆనుకుని (నార్త్ ఫేసింగ్) 10 సెంట్ల స్థలము అమ్మబడును.
95507 29543
89789 77128

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరు దగ్గరలో జంగారెడ్డిగూడెం రోడ్డుకు తూర్పు ఫేసింగ్ కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. Ph: 95427 52999.

LEASE/ RENT

పొలము లీజుకు ఇవ్వబడును
రాజానగరం, మురారి నందు హైవేని ఆనుకుని 5 ఎకరముల పొలము కమర్షియల్‌కి లీజుకి ఇవ్వబడును.
85005 23456

LEASE/ SALE

ముదినేపల్లి మం॥ సింగరాయపాలెంలో బావాజీమఠం గుడి ఎదురుగా 200 చ॥గ॥ల్లో అన్ని సౌ॥తో నిర్మించిన కమర్షియల్ బిల్డింగ్. సేల్/లీజుకు కలదు. సంప్ర ✆ 98662 82619

TO LET

ఏలూరు R.R. పేట ములుకుట్ల వారి వీధిలో రమేష్ హాస్పిటల్ ఎదురుగా శ్రీసాయి బాలాజీ ఎన్‌క్లేవ్ నందు 2BHK ఫ్లాట్ (నెం: 207) అద్దెకు కలదు. వాట్సప్ కాల్/మెసేజ్: ✆ +91 94408 87887.

ఏలూరు అశోక్‌నగర్- గంగానమ్మగుడి దగ్గర శ్రీవల్లీ అపార్ట్‌మెంట్‌లో 3A 3BHK ఫ్లాట్ అన్ని వసతులు గలది అద్దెకు కలదు. ✆ 98485 54729.

తణుకు కోర్టు ఎదురుగా ఆలమూరి వారి వీధి, కోస్టల్ బ్యాంక్‌పైన 3rd ఫ్లోర్‌లో తూ॥ఫే॥ 3 BHK ఫ్లాట్ లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. (నో కార్ పార్కింగ్). ✆ 98661 00863, 92997 04018.

COMMERCIAL

Hospital Building For Rent Near Old Bus Stand Eluru. Ph: 9848112379, 8106799778

ఏలూరు- R.R. పేట- కస్తూరిబావారి వీధిలో భారత్ గ్యాస్ ఎదురుగా 800 Sft బిల్డింగ్‌లో 3rd ఫ్లోర్ వ్యాపార సంస్థలకు అద్దెకు కలదు. ✆ 97040 52626.

ఏలూరు RR పేట అగ్రజ్ ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ 11.5x33 అ॥ కొలతలు గల షాపు అద్దెకు ఇవ్వబడును. ✆ 92461 95969.

JOBS

Wanted Sony TV Installation Engineers at Bhimavaram & Palakollu, W.G Dist. Contact: 97048 87799, 98485 77722.

Wanted Specialist Doctors work with Hospital Management, Physician, Laproscopic Surgeon, Lady Gynocologist (DGO). Cont: 94410 62166.

45 సం॥లు వయస్సు పైబడిన పాన్‌పోర్టు కలిగి ఉండి ఇంటిపని వంటపని చేయుటకు గాను ఒక మహిళ కావలెను. సంప్ర॥ 8523099305.

ఒక ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సీనియర్ అకౌంటెంట్‌గా వర్క్ చేయుటకు అర్హతగల అభ్యర్థులు కావలెను. ఆసక్తికలవారు సంప్రదించండి. రాజమండ్రి సెల్: 92466 49156.

ఏలూరులో యార్న్ సంస్థకు పనిచేయుటకు వర్కర్స్ సూపర్‌వైజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు డ్రైవర్లు (బొలెరో) కావలెను. సంప్ర॥ ✆ 99634 71011, 99634 71015.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

ఏలూరులో MNC కంపెనీలో వర్క్‌చేయుటకు M/F ఎంప్లాయిస్ కావలెను. Q: డిగ్రీ, 25Y-35Y, బైక్‌మన్స్ ఆకర్షణీయమైన జీతం. అనుభవజ్ఞులైనవారు వెంటనే సంప్రదించండి. సెల్: ✆ 98669 34448.

పెదవేగి మండలం కొప్పుల వారి గూడెంలో శ్రీ విజయసూర్య పాలిమర్స్ నందు జాబ్ చేయుటకు MPC, BiPC, B.Tech, Tally గల వారు కావలెను. సంప్ర॥ 94406 64448, 88855 20777.

WANTED
శ్రీరామ్ ఫైనాన్స్ (ప్రై)లి॥,
ఏలూరు,తణుకు,చింతలపూడి బ్రాంచీల నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ ఏజెంట్స్‌గా పనిచేయుటకు ఉత్సాహ వంతులైన యువకులు కావలెను.
విద్యార్హత : ఇంటర్ / డిగ్రీ
వయస్సు : 28 సం॥ లోపు.
ఇంటర్వ్యూ తేది: ది.30.09.2024
ఉ॥10 గం॥ల నుండి
ఆకర్షణీయమైన జీతం + ఇన్సెటివ్స్.
అడ్రస్
శ్రీరామ్ ఫైనాన్స్ (ప్రై)లి॥
వసంత మహల్ బ్యాక్‌సైడ్ ఏలూరు
Cell : 6304 187509, 76708 78230

ఏలూరు మెయిన్ బజార్ మెడికల్ షాపు నందు పని చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ ✆ 94403 42947.

జంగారెడ్డిగూడెం మోహన్‌సాయి బజాజ్ షోరూమ్‌లో పని చేయుటకు వర్క్‌షాప్ సూపర్‌వైజర్, స్పేర్స్ ఇన్‌ఛార్జ్, అకౌంటెంట్ కావలెను. ✆ 96669 69611.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

నాని (Nanny) USA లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని వీసా కలిగిన 40-50 సం॥ ఆడమనిషి కావలెను. వసతి కల్పించబడును. ✆ 9440757004.

VISA ఉన్న ఆయా (Age 40 సం॥ - 50 సం॥) కావలెను. అమెరికాలోని అట్లాంటలో పనిచేయుటకు బాదర బందీలేని వారు కావలెను. 93464 41024.

హర్షిణి హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

Hyd లో 24 గం॥ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు Exp. భార్యాభర్త కపుల్స్ కా॥ బర్త్, మగ పేషెంట్‌కి సేవ, భార్య ఇంటి, వంటపనికి (30-40 సం॥). జీ: 28-32 వేలు+ రూం ఫ్రీ. ✆ 9849053822.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

మచిలీపట్నం, భాస్కరపురం నందు ముగ్గురికి వంటపని, ఇంటిపని చేయుటకు ఏ బాదరబందీ లేని 40 సం॥ వయస్సు గల ఆడమనిషి పనిచేయుటకు కావలెను. ✆ 70136 19109.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

హైదరాబాద్‌లో 24 గంటలు ఇంటి వద్దనే ఉంటూ ఇంటిపని లేదా చిన్నపాపను చూసుకొనుటకు హిందీ, తెలుగు భాష వచ్చిన మహిళ కావాలి. జీ: 18,000/- ✆ 7670979317.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం; కైకలూరు; ఆకివీడు; గణపవరం హెడ్ క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం & అలవెన్సులు ఇవ్వబడును. 2 వీలర్ తప్పనిసరి. సంప్రదించండి: Ultra Tech Minerals, Guntur. Mail: ultratechminerals.gnt@gmail.com, Ph: 98482 45626 & 95733 08158. గమనిక: ఆక్వారంగంలో అనుభవం కలిగిన అభ్యర్థులు మాత్రమే సంప్రదించవలెను.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP. మంచానున్న వృద్ధులు, పేషెంట్లను, బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

రక్ష ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో వృద్ధులను చూసుకొనుటకు, భార్యాభర్తలు మరియు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 17-20 వేలు+ భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9618471222, 9618431222.

Veedol ఇంజిన్ ఆయిల్స్ మార్కెట్ చేయుటకు ఏలూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 25-40 సంవత్సరాలలోపు వయసు ఉండి ఇంటర్ ఆపైన చదివి ఫీల్డ్ సేల్స్‌లో కనీస అనుభవం కలిగిన వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF & ESI, TA, DA & ఇన్సెంటివ్స్. శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం, Cell: 80085 77055, 94401 56633.

WANTED
Experienced App download and field Sales Executives to Promote our OTT app in & around West Godavari & East Godavari Districts
We welcome interested DISTRIBUTORS.
Mail your resume with your photo to
sridhar@bcndigitaltv.com
The Bhimavaram Community Network, Madhapur , Hyd

BATACH WELFARE FOUNDATION
నందు మండల కో ఆర్డినేటర్‌గా పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా పనిచేయడానికి క్రమశిక్షణ కలిగిన అభ్యర్థులు కావలెను.
అర్హత : ఏదైనా డిగ్రీ లేదా (10+2) Pass
వయస్సు : 21 సం॥ నుండి 45 సం॥ వయస్సు లోపు
జీతం : 12 వేలు నుండి 18 వేలు PF, ECI, Insurance Facility
ఇంటర్వ్యూ తేది: 29-09-24 (ఆదివారం) 30-09-24 (సోమవారం)
సమయం : ఉ॥ 9.30 గం॥ నుండి సా॥-5 గం॥ వరకు
స్థలము: Up Stairs Indian Bank Surya Teja Nagar Road Beside ASNM Jr College, Palakollu -534260
Phone: 63042 29175

MARKETING/ SALES

ప్రముఖ కంపెనీలో: మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. ✆ 83282 77447, 79890 59301, 80747 59794.

ఆసియాలోనే అతిపెద్ద విద్యాసంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కావలెను. జీతం. Up to 25,000/- Contact: 95330 47899.

CATERING

రాయపూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 9425203443

SECURITY GUARDS

తాడేపల్లిగూడెం, రావులపాలెం జంగారెడ్డిగూడెం, తణుకు, ఏలూరు, భీమవరం & తూర్పు / పశ్చిమ గోదావరిలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, 50 సం॥లోపు. జీతం: 13,000 + PF+ESI. Ph: 72880 04466

TOURS AND TRAVELS

చలసాని ట్రావెల్స్ (కాళేశ్వరి) ఏలూరు నుండి బెంగుళూరు, బెంగుళూరు నుండి ఏలూరు ప్రతి రోజు Ac స్లీపర్ బస్సులు మరియు పార్సిల్ సౌకర్యం కలదు. మినీ బైపాస్, ఏలూరు. ✆ 93946 76769.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.





సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.



రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

పీఎంశ్రీలో 25 పాఠశాలల అభివృద్ధి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీఎంశ్రీ యోజనలో జిల్లాలో 25 పాఠశాలలను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ నాగరాణి పేర్కొన్నారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా- పీఎం శ్రీయోజన లక్ష్యాలపై ఆమె సంబంధిత అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.6 లక్షల చొప్పున నిధులు మంజూరవుతాయన్నారు. ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, గ్రంథాలయాలు, క్రీడా పరికరాలు వంటివి సమకూరతాయని వెల్లడించారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఎస్ఎస్ఏ ఏపీసీ శ్యాంసుందర్, డీఈవో కార్యాలయ ఏడీ వెంకటేశ్వరరావు, వైద్యఆరోగ్యశాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ నాగరాణి

కలెక్టర్‌ను కలిసిన జిల్లా అధికారులు.. ఇటీవల నియమితులైన జిల్లా అధికారులు పలువురు కలెక్టర్ నాగరాణిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ, భీమవరం ఆర్డీవో ప్రవీణ్‌కుమార్ రెడ్డి, భూగర్భగనుల శాఖాధికారి రవిప్రసాద్, ఏపీఈపీడీఎస్‌సీఎల్ ఎస్ఈ రఘునాథ, డీఈ వెంకటేశ్వరరావు, చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి అప్పారావు తదితరులు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

అభివృద్ధి ప్రణాళిక కీలకం.. స్వర్ణాంధ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై ఆమె కలెక్టరేట్‌లో శనివారం సమీక్ష నిర్వహించారు. జిల్లాను ప్రగతి పథంలో నిలిపేందుకు ఈ ప్రణాళిక ఎంతో కీలకమన్నారు. రూపకల్పనలలో ప్రజల్ని భాగస్వాములు చేయాలని సూచించారు. డీఆర్వో ఉదయభాస్కరరావు, సీపీవో మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జీవో 117 రద్దు ప్రకటన హర్షణీయం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యాశాఖలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117ను రద్దు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం పేర్కొన్నారు. ప్రాథమిక విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన ఈ జీవోను రద్దు చేయాలని గత రెండేళ్లుగా ఏపీటీఎఫ్ ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ప్రతి ఉన్నతపాఠశాలలో తెలుగు, ఆంగ్లం మాధ్యమాల్లో బోధనను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉండిలో 50.4 మి.మీ వర్షం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు 24 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఉండి మండలంలో 50.4 మి.మీ. వర్షం కురిసింది. మండలాల వారీగా కాళ్ల 49.4, ఆకివీడు 35.2, ఇరగవరం 34.8, గణపవరం 32.6, భీమవరం 30.6, పాలకోడేరు 30.2, అత్తిలి 29.0, పెనుగొండ 28.4, ఆచంట 21.2, తణుకు 20.6, యలమంచిలి 16.8, పెనుమంట్ర 16.2, నరసాపురం 16.2, పాలకొల్లు 14.6.



విద్యార్థినిలతో మాట్లాడుతున్న న్యాయమూర్తులు, అధికారుల బృందం

వసతి గృహాల్లో సౌకర్యాలు మృగ్యం

నరసాపురం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో సౌకర్యాలు మృగ్యమని తాము గుర్తించిన సమస్యలను ఉన్నత న్యాయస్థానాలకు నివేదిస్తామని పదో అదనపు జిల్లా జడ్జి, నరసాపురం న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ పి.విజయదుర్గ తెలిపారు. నరసాపురం వలందరరేవు వద్ద ఉన్న హాలండ్‌వార్ఫ్ బాలికల వసతిగృహం, ఎన్టీఆర్ కాలనీలోని బీసీ, ఎస్సీ బాలికల వసతిగృహాలను న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారుల బృందంతో కలిసి విజయదుర్గ శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వంటగదులు, సరకు నిల్వలు, విద్యార్థుల గదులు, డ్రెయిన్లు, మరుగుదొడ్లు తదితర వాటిని పరిశీలించారు. ఆయా వసతి గృహాల్లో అపరిశుభ్ర వాతావరణం, కిటికీలకు మెష్‌లు లేకపోవడం, డ్రెయిన్లు ఏర్పాటు చేయకపోవడం తదితర సమస్యలు గుర్తించినట్లు న్యాయమూర్తి విజయదుర్గ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు సివిల్‌జడ్జి కె.శ్రీనివాస్, డీఎస్పీ మురళీకృష్ణ, పట్టణ సీఐ బి.యాదగిరి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగొండి బాలాజీ, లీగల్‌సర్వీసెస్ సభ్యుడు చల్లా దానయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

50 వేల విత్తన బంతులు సిద్ధం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు విత్తన బంతులను తయారు చేస్తున్నారు. భీమవరంలో ఆ క్లబ్ శాఖల సభ్యులు పీఎస్ఎం బాలికోన్నత పాఠశాల ఆవరణలో వీటిని తయారు చేయిస్తున్నారు. సపోటా, దానిమ్మ, సీతాఫలం, టేకు, ఎర్రచందనం, రావి, వేప తదితర రకాల విత్తనాలను మట్టి, పేడ కలిపిన ముద్దల్లో ఉంచుతున్నారు. విద్యార్థులు, యువత, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని ఇప్పటి వరకు 50 వేల బంతులు సిద్ధం చేసినట్లు క్లబ్ ప్రతినిధులు చెప్పారు. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా వీటిని అధికారులకు అందజేస్తామని తయారీ విభాగం కన్వీనర్ పులవర్తి మణి తెలిపారు.



తయారీ ప్రక్రియను పరిశీలిస్తున్న క్లబ్ ప్రతినిధులు

వేలం ప్రకటన
XI th Addl. District Judge at Tadepalligudem
E.P.No.231/2021, ARC No.94/2018
Between:
M/s Shriram City Union Finance Ltd., Rajahmundry-2, Rep by Regional Manager & GPA Holder D.Rama Mohan, S/o Lakshmi Narayana, Rajamahendravaram Zone ..DHR
AND
BV Naga Malleswara Rao & Others ..JDR's

పై నెంబరు గ్రంథము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 3వ JDR అయిన శ్రీమతి కొవ్వూరి శాంతకుమారి మరియు 4వ JDR రేలంగి రమేష్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీకోర్టు వారు 14.10.2024 తేదిన శ్రీకోర్టు వారి ఆవరణలో ఉదయం 10.30 ని॥ల నుండి బహిరంగంగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీకోర్టు వారి యెదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటం అయినది. వేలం పాటలో పాల్గొనదలచినవారు తదుపరి వివరముల కొరకు తాడేపల్లిగూడెం 11వ అదనపు జిల్లా కోర్టు మరియు నజారత్ వారి ఆఫీసు నందు సంప్రదించగలరు.

Schedule of Immovable Property Filed on Behalf of the DHR for JDR No.3, Smt Kovvuri Santha Kumari, W/o Satyanarayana Reddy

Schedule

West Godavari District, Tadepalligudem Sub-District, Tadepalligudem Municipality Area, Old Ward No.32, New 25th Ward, Yagarlapalli Village accounts, R.S.No.6/4 nearby Door No.14-20-16, cut of total extent 1350 Sq.Yards in Which Northern side an extent of 127.25 sq.yds or 106.39 sq.mtrs is measured and **bounded by: East:** Passage-18.9 Ft, **South:** Remaining Part of Plot No.20 belongs to Smt Bolla Sridevi-60.7 Ft, **West:** Site of Tadikonda Nageswara Rao-18.8 Ft. **North:** Site of V.Ramalinga Varma Prasad-61.7 Ft. With all easementary rights over the Schedule Immovable Property for Ingress and Egress.
DHR విలువ: రూ.8,00,000
అమీనా విలువ: రూ.12,00,000 JDR విలువ: ఇవ్వలేదు

Schedule of Immovable Property Filed on Behalf of the DHR for JDR No.4, Relangi Ramesh, S/o Dineswara Rao

Schedule

West Godavari District, Tadepalligudem Sub-District, Tadepalligudem Municipality Area, Old Ward No.32, New Ward No.25, Yagarlapalli Village accounts, R.S.No.6/4 nearby Door No.14-20-16, cut of total extent 1350 Sq.Yards divided into house Plots in Which Plot No.10 measuring 252.429 Sq.yards in Which Southern Side an extent of 125.16 Sq.yards in which Eastern Part an extent of 62.58 Sq.yards along with passage on 4' width passage from East to West on Northern side is measured and **bounded by: East:** Passage-18.9Ft, **South:** Site of V.Ramalinga Vara Prasad-30 Ft, **West:** Property Purchased by D.Daneswara Rao, **North:** Remaining Site of Plot No.10 belongs to K.Santha Kumari-29.1 Ft. With all easementary rights over the Schedule Immovable Property for Ingress and Egress as usual
DHR విలువ: రూ.4,00,000
అమీనా విలువ: రూ.7,50,000 JDR విలువ: ఇవ్వలేదు

తాడేపల్లిగూడెం 28-09-2024 KVSNR గోపాల్, అడ్వకేట్, సాయిబాబా టెంపుల్, ఏలూరు. సెల్: 9949885456

వరద బాధితులకు విరాళాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో వరద బాధితుల సహాయార్థం భీమవరం మండలంలో ఎస్ఆర్ ప్రైమ్ స్కూలు తరఫున రూ.లక్ష విరాళం చెక్కును గ్రంధి సురేష్, ఆరేటి కాశీవిశ్వేశ్వరరావు, ప్రిన్సిపల్ కె.మల్లేశ్వరి తదితరులు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుకు శనివారం అందజేశారు. భీమవరంలోని గంధం స్టీల్స్ అధినేత గంధం నాగబాబు రూ.లక్ష, భీమవరం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.71 వేల చొప్పున విరాళాలు ఇచ్చారు.



ఎమ్మెల్యే రామాంజనేయులుకు చెక్కులు అందజేస్తున్న ఎస్ఆర్ ప్రైమ్ స్కూలు నిర్వాహకులు, గంధం స్టీల్స్ అధినేత నాగబాబు

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -121 రిటైల్ ధర 143 చికెన్ విత్ స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

ఉద్యోగులకు ఐఆర్, డీఏ ప్రకటించాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన ఉద్యోగులకు దసరా కానుకగా ఐఆర్, డీఏ ప్రకటించాలని ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి రాజు రవీంద్రరాజు కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ సమస్యలు పరిష్కరిస్తారని ఉద్యోగులు ఎంతో ఆశగా ఉన్నారని పేర్కొన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయమన్నారు. దాన్ని నిలుపుదల చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు పేర్కొన్నారు.

ఈనాడు ప్రతిభ
pratibha.eenadu.net/eenadupratibha.net
ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్

✦ గోవాలో ఏటా నిర్వహించే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) 55, 56వ ఎడిషన్లకు డైరెక్టర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?



జ: ప్రముఖ భారత దర్శకుడు శేఖర్ కపూర్

✦ 2024–2025 సంవత్సరానికి 'ఆసియా డిజాస్టర్ ప్రిపేర్డ్‌నెస్ సెంటర్ (ఏడీపీసీ) అధ్యక్ష బాధ్యతలను ఇటీవల ఏ దేశం చేపట్టింది? జ: భారత్

మాదిరి ప్రశ్నలు

(ఎన్‌డీఎంఏ సభ్యుడు, విభాగాధిపతి రాజేంద్రసింగ్ 2024, జులై 25న ఏడీపీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు)

✦ దేశంలోనే తొలిసారిగా ఏ ఓడరేవులో సమగ్ర వ్యవసాయ ఎగుమతి సౌకర్యాన్ని (ఇంటిగ్రేటెడ్ అగ్రి ఎక్స్‌పోర్ట్ ఫెసిలిటీ) అభివృద్ధి చేస్తున్నారు? (ఈ ప్రాజెక్టు విలువ రూ.284.19 కోట్లు. విస్తీర్ణం 67,422 చదరపు మీటర్లు. ఈ ఓడరేవు ఇప్పటికే దేశంలో మొదటి 100 శాతం ల్యాండ్ లార్డ్ పోర్టుగా గుర్తింపు పొందింది.)

జ: జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు, ముంబయి

✦ 'వరల్డ్ హెపటైటిస్ డే'ను ఏటా ఏ రోజు నిర్వహిస్తారు? ('ఇట్స్ టైం ఫర్ యాక్షన్' అనేది ఈ ఏడాది థీమ్.) జ: జులై 28

✦ దేశంలో 500వ కమ్యూనిటీ రేడియో స్టేషన్ 'అప్నా రేడియో 90.0 FM'ను ఇటీవల ఎక్కడ ప్రారంభించారు? జ: ఐజ్వాల్

మరింత సమాచారం

ప్రిపరేషన్ టెక్నిక్


అన్ని సబ్జెక్టులను చదవడానికి, రివిజన్‌కు వీలు కల్పించే విధంగా స్టడీప్లాన్ సిద్ధం చేసుకోవాలి. సబ్జెక్టుల వారీగా అభ్యర్థుల బలాలు, బలహీనతల ఆధారంగా ఆ ప్రణాళిక ఉండేలా చూసుకోవాలి.

డీఎస్సీ/టెట్ - 2024
తెలుగు కంటెంట్

నవోతరగతి

తెలుగు

ప్రత్యక్ష దైవాలు



తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదు!

ప్రశ్నలు జవాబులు

1) 'ప్రత్యక్ష దైవాలు' పాఠం రచించిన కవి గురించి రాయండి. (4 మా.)

జ: 'ప్రత్యక్ష దైవాలు' పాఠం రచించిన కవి ఎఱ్ఱన.

కాలం: క్రీ.శ.14వ శతాబ్దం. తల్లిదండ్రులు: పోతమ్మ, సూరనలు. జననం: పాకనాడు సీమ (నెల్లూరు జిల్లా కందుకూరు సమీపంలోని గుడ్లూరు గ్రామం). ఉద్యోగం: అద్దంకిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి. రచనలు: రామాయణం, హరివంశం, అరణ్యపర్వశేషం, నృసింహపురాణం బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు. రచనా శైలి: సూక్తి వైచిత్రితో పేరెన్నిక గన్నది. ✦ ప్రస్తుత పాఠ్యాంశాన్ని మహాభారతంలోని అరణ్యపర్వంలోని 5వ ఆశ్వాసం నుంచి గ్రహించారు.

2) వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్న నేటి రోజుల్లో 'తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదు' అనే ధర్మవ్యాధుడి అభిప్రాయ ప్రాధాన్యతను పాఠం ఆధారంగా వివరించండి. (8 మా.)

జ: తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదని మన పురాణాలు, ఇతిహాసాలు, శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ✦ తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవాలు. ✦ వారిని కష్టపెట్టకూడదు. ✦ కేవలం అమ్మానాన్నలను పూజించడం తప్ప వేరే దైవాన్ని కూడా పూజించని ధర్మవ్యాధుడు ధర్మాత్ముడు అయ్యాడు. ✦ వేదాలు, శాస్త్రాలు చదివిన కౌశికుడి లాంటి వ్యక్తికి కూడా ధర్మసూక్ష్మాలు తెలిపాడు. ✦ మనకు శరీరాన్నిచ్చి, పెంచి, పోషించి ఒకస్థాయికి తీసుకుని వచ్చిన తల్లిదండ్రులను మించిన దైవం లేదని ధర్మవ్యాధుడు తన మాటలు, ఆచరణ ద్వారా నిరూపించాడు. ✦ తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఎంత జ్ఞానం సంపాదించినా, పుణ్య కార్యాలు చేసినా ప్రయోజనం లేదు. ✦ యజ్ఞాలు, వ్రతాలు, పూజలు అన్నీ చేసిన ఫలితం తల్లిదండ్రుల సేవ వల్ల లభిస్తుంది. ✦ ఇంట్లో కన్నవారి రూపంలో ఉన్న ప్రత్యక్ష దైవాలను వదిలి జ్ఞానం, పుణ్యం కోసం ఎక్కడెక్కడికో వెళ్లడం వెర్రితనం.

– చెరుకూరి వేంకట సూర్యనారాయణ శర్మ

ముఖ్యమైనవి మరికొన్ని..

8 మార్కుల ప్రశ్నలు

1) ప్రత్యక్ష దైవాలు పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

2) ఈ పాఠం ఆధారంగా ధర్మవ్యాధుడి వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

జవాబుల కోసం

మనుగడకు మూలాలు.. ప్రగతి సాధనాలు!

ఇండియన్ జాగ్రఫీ

ఆధునిక ప్రపంచం మనుగడ అంతా శక్తివనరులపైనే ఆధారపడి నడుస్తోంది. విద్యుత్తు తయారీకి, వాహనాలు నడిచేందుకు, వివిధ ఉత్పత్తులకు శిలాజ ఇంధనాలే ప్రధాన ఆధారాలు. ఆర్థిక, అభివృద్ధి కార్యకలాపాల్లో వాటిని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, అణుశక్తికి సంబంధించిన ప్రాథమికాంశాలను పరీక్షార్థులు తెలుసుకోవాలి. దేశంలో వాటి లభ్యత, విస్తరణ, ఉత్పత్తి తీరుతెన్నులు, ఆ కార్యకలాపాల్లో నిమగ్నమైన భారత ప్రభుత్వ సంస్థల గురించి అవగాహన కలిగి ఉండాలి.



రావత్‌భటాలోని రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్‌ఏపీపీ)

శక్తివనరులు

ఆధునిక యుగంలో దేశ ఆర్థిక వ్యవస్థను నిర్దేశించే ప్రధాన కారకం శక్తివనరు. ఏదైనా ఒక దేశం వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఇది చాలా అవసరం. ఒక ప్రదేశ ఆర్థిక అభివృద్ధి, అక్కడి శక్తిసంపద, దాన్ని వినియోగిస్తున్న విధానంపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శక్తివనరులను ప్రాథమిక స్థాయి నుంచి అంటే ఆహార పదార్థాలను వండుకోవడం నుంచి ఆధునిక స్థాయి అంటే పరిశ్రమలు, వ్యాపారం, రవాణా, సమాచార అభివృద్ధి వరకు బహుళ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారు. మూలాధారం, వినియోగం ఆధారంగా శక్తివనరులను రెండు రకాలుగా పేర్కొనవచ్చు. అవి 1) వాణిజ్యేతర శక్తి 2) వాణిజ్య శక్తి. అటవీ ఉత్పత్తులు, కర్రబొగ్గు, ఆవు పేడ, వ్యవసాయ వ్యర్థాలు, పశువుల శక్తి మొదలైనవి వాణిజ్యేతర శక్తి వనరులు. నేలబొగ్గు, సహజవాయువు, జలవిద్యుత్తు, చమురు (క్రూడ్ ఆయిల్), పవనశక్తి, సౌరశక్తి, అణుశక్తి మొదలైనవి వాణిజ్య శక్తికి ఉదాహరణలు. మరోవిధంగా శక్తివనరులు రెండు రకాలు అవి-

> దేశంలో బొగ్గు ఉత్పత్తిలో ముందంజలో ఉన్న రాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్. ప్రస్తుతం 90% బొగ్గు ఉత్పత్తి ఉపరితల గనుల ద్వారా జరుగుతోంది. భారత్ బొగ్గును నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్‌కు ఎగుమతి చేస్తూ; ఇండోనేసియా, దక్షిణాఫ్రికాల నుంచి దిగుమతి చేసుకుంటోంది.

1) తరిగిపోయేవి: వాడిన కొద్దీ నిల్వలు తగ్గిపోతూ ఉంటాయి. పునరుత్పత్తి చేయడం కుదరదు. వీటినే సంప్రదాయ ఇంధన వనరులు అంటారు. అవి- బొగ్గు, చమురు, సహజవాయువు, అణుశక్తి, యురేనియం, థోరియం.

2) తరగనివి: ఎంత వాడినా, ఎన్నిసార్లు వాడినా తరిగిపోవు. మళ్లీ మళ్లీ ఉపయోగించవచ్చు. వీటినే సంప్రదాయేతర ఇంధన వనరులు అంటారు. అవి నీరు, గాలి, సూర్యరశ్మి మొదలైనవి.

దేశంలో వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు, ముడిచమురు, అణుశక్తి, సహజవాయువు, జలవిద్యుత్తును వినియోగిస్తున్నారు. నేడు సౌరశక్తి, పవనశక్తి, సముద్ర తరంగాల శక్తి, జీవశక్తి (బయోఎనర్జీ) ఉత్పత్తి, వాడకమూ పెరిగింది.

సంప్రదాయ ఇంధన వనరులు

బొగ్గు: ఇంధన వనరుల్లో ప్రధానమైంది. దేశంలో జరిగే విద్యుత్తు ఉత్పత్తిలో 50% పైగా బొగ్గు ద్వారానే జరుగుతోంది. ప్రపంచంలో అధిక బొగ్గు నిల్వలున్న దేశాల్లో భారత్ 5వ స్థానంలో (2023-24 - 378.21 బి.టన్నులు) ఉంది. (మొదటి నాలుగు స్థానాల్లో అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా ఉన్నాయి.) ప్రపంచంలో బొగ్గు ఉత్పత్తి దేశాల్లో భారత్‌ది రెండో స్థానం (2023-24- 997.25 మిలియన్ టన్నులు). (మొదటి స్థానంలో చైనా, మూడో స్థానంలో ఇండొనేసియా ఉన్నాయి.) బొగ్గును 'నల్లబంగారం' అంటారు. దేశంలో బొగ్గు నిక్షేపాలు రెండు రకాలు.

గోండ్వానా రకం నిక్షేపాలు: ఇవి కార్బోనిఫెరస్ యుగంలో ఏర్పడ్డాయి. మహానది, సోన్, నర్మద, దామోదర్ నదీ లోయ ప్రాంతాల్లో; తెలంగాణ, ఏపీలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్నాయి. దేశంలోని మొత్తం బొగ్గులో 98% ఈ రకమే. నాణ్యమైన ఆంత్రసైట్, బిట్యుమినస్ రకానికి చెందింది.

టెర్షియరీ రకం: ఇది లిగ్నైట్ రకానికి చెందింది. అస్సాం, శివాలిక్ కొండల వద్ద రాజస్థాన్, కశ్మీర్‌లో; తమిళనాడులోని కడలూర్ జిల్లా నైవేలి, గుజరాత్‌లోని కచ్ ప్రాంతాల్లో లభిస్తుంది. దేశం బొగ్గు నిల్వల్లో ఈ రకం 2% మాత్రమే.

బొగ్గు రకాలు: బొగ్గు ఏర్పడే క్రమంలో ఒత్తిడి, ఉష్ణోగ్రత, కాలం ఆధారంగా పలు రకాలుగా ఏర్పడతాయి. బొగ్గులో మందం, గట్టిదనం, తేమశాతం, బూడిద రకం వేరుగా ఉంటాయి.

ఆంత్రసైట్: ఇది నాణ్యమైంది, దృఢమైంది. నలుపు రంగులో ఉంటుంది. ఇందులో 80% పైగా కార్బన్ ఉంటుంది. జమ్ము-కశ్మీర్‌లో లభిస్తుంది. మండేటప్పుడు నీలి రంగులో ఉంటుంది.

బిట్యుమినస్ రకం: మెత్తగా ఉంటుంది. దేశంలో అత్యధికంగా ఉన్నది ఇదే. దీనిలో కర్బనం 40-80%, తేమ 15-40% ఉంటుంది. ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌ల్లో లభిస్తుంది.

లిగ్నైట్: దీన్ని గోధుమ రంగు బొగ్గు అంటారు. 40%-50% కర్బనం, 35% తేమ ఉంటుంది. నైవేలి (తమిళనాడు), పల్నా (రాజస్థాన్), లక్ష్మీపుర్ (అస్సాం), కారేవా (జమ్ము-కశ్మీర్)ల్లో లభిస్తుంది. తమిళనాడులో లిగ్నైట్ నిక్షేపాలు అధికం.

పీట్: దీనిలో 40-50% కర్బనం ఉంటుంది. బొగ్గు తయారయ్యే క్రమంలో ఏర్పడుతుంది. దీన్ని కాల్చినప్పుడు పొగ, బూడిద ఎక్కువగా వస్తాయి.

> దేశంలో 1774లో అప్పటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ అనుమతితో మొదటిసారిగా పశ్చిమ బెంగాల్‌లోని 'రాణిగంజ్' వద్ద బొగ్గు గనుల తవ్వకం ప్రారంభమైంది.
>
> ప్రపంచ థర్మల్ విద్యుత్తు వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో చైనా, అమెరికా ఉన్నాయి.

ముడిచమురు: పెట్రోలియం అంటే శిలాజ ఇంధనం. దీని నుంచే పెట్రోలు, డీజిల్, కిరోసిన్ లభిస్తాయి. దేశంలో మొదట అస్సాంలోని మాకూమ్ (1867)లో ముడిచమురు గుర్తించగా, అస్సాంలోని డిగ్బాయ్ (1889)లో తొలుత చమురు వెలికితీశారు. సహర్ కటియ, కాంబట్ సింధుశాఖ, బాంబే హై వద్ద పెట్రోలియం నిల్వలను గుర్తించారు. 1956లో భారత్‌లో ఓఎన్‌జీసీ (ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్) ఏర్పడింది. నాటి నుంచి దీని పర్యవేక్షణలో చమురు నిల్వల అన్వేషణ, వెలికితీత జరుగుతోంది. 2024, సెప్టెంబరు 19 నాటికి భారత్‌లో గుర్తించిన చమురు నిల్వల అంచనా 410.5 మిలియన్ మెట్రిక్ టన్నులు. 2023-24 నాటికి వెలికితీసిన ముడిచమురు 29.4 మిలియన్ మెట్రిక్ టన్నులు.

> ఒక బారెల్ ముడిచమురు నుంచి 42% పెట్రోలు, 22% డీజిల్, 9% జెట్ ఇంధనం, 5% కిరోసిన్, 4% ఎల్‌పీజీ, 18% ఇతర పదార్థాలు వస్తాయి.
>
> ప్రపంచ పెట్రోలు వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో అమెరికా, రెండో స్థానంలో చైనా ఉన్నాయి.


సహజ వాయువు: భారత్‌లో సహజవాయువు పరిశ్రమ 1960ల్లో అస్సాంలోని డిగ్బాయ్, మహారాష్ట్రలోని ముంబయి హై ఫీల్డ్‌లో ప్రారంభమైంది. 2020-21 లెక్కల ప్రకారం దేశంలో మొత్తం సహజవాయువు నిల్వలు 1,372.62 బి.క్యూబిక్ మీటర్లు. మొత్తం నిక్షేపాల్లో సముద్ర తీరప్రాంతాల్లో ఎక్కువగా ఉండగా, పశ్చిమ తీరంలో 23.7%, తూర్పు తీరప్రాంతాల్లో 41%గా ఉంది. దేశంలో ఉత్పత్తి అయ్యేమొత్తం సహజవాయువులో 75% ఓఎన్‌జీసీ ఉత్పత్తి చేస్తుంది.

అణుశక్తి: అణుశక్తికి కావాల్సినవి యురేనియం, థోరియం నిల్వలు. దేశంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాల తీరప్రాంతంలో ఇల్మినైట్, మోనోజైట్ ఖనిజాలు లభిస్తాయి. ఇల్మినైట్ నుంచి టిటానియం, మోనోజైట్ నుంచి థోరియం వస్తాయి. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను 1967లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దేశంలో 6,780 మెగావాట్ల సామర్థ్యంతో 7 వేర్వేరు కేంద్రాల్లో మొత్తం 24 అణువిద్యుత్తు రియాక్టర్లు పనిచేస్తున్నాయి. 1972లో రాజస్థాన్‌లోని కోటా సమీపంలో రెండో అణువిద్యుత్తు కేంద్రాన్ని రావత్‌భటాలో స్థాపించారు.



రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

పొంచి ఉన్న ప్రమాదం!




మరమ్మతులు చేపట్టాల్సిన వంతెన



గున్నంపల్లి, కప్పలకుంట మధ్యలోని పోలవరం కాలువకు ఇరువైపులా జాతీయ రహదారి విభాగిని దాటి ప్రమాదకరంగా వెళ్తున్న వాహన చోదకులు

ద్వారకాతిరుమల మండలం గున్నంపల్లి, కప్పలకుంట మధ్యలోని జాతీయ రహదారిపైనున్న వంతెన బలహీనంగా ఉంది. తాత్కాలికంగా వంతెనకు మరమ్మతులు చేపట్టేందుకు వాహనాలను దారి మళ్లించాల్సి ఉంది. దీంతో పది రోజుల క్రితం వంతెనకు ఇరువైపులా ఉన్న జాతీయ రహదారి విభాగినులను కొంతమేర తొలగించారు. పనులింకా మొదలుకాకపోవడంతో తాత్కాలికంగా వాహనదారులు ఇటువైపు రాకుండా ఉండేందుకు బారికేడ్లను ఉంచారు. అయినాసరే కొంతమంది వాహనదారులు ప్రమాదకరంగా జాతీయ రహదారిని దాటుతున్నారు. ఇరువైపులా అత్యంత వేగంతో వస్తున్న వాహనాలు ఏమరుపాటు వహిస్తే ప్రమాదం పొంచి ఉన్నట్టే. మరమ్మతులు పూర్తయ్యేవరకూ బారికేడ్లను పటిష్ఠంగా ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, ద్వారకాతిరుమల






ఆవరణలోని పాలశీతలీకరణ కేంద్రం చెంత ఇలా..

చెట్ల చెంత పుట్టలు

చిట్టడవి కాదిది.. మార్కెట్ యార్డే!

అత్తిలిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో తుప్పలు ఏపుగా పెరగడంతో చిట్టడవిని తలపిస్తోంది. చెట్లను ఆనుకొని పుట్టలున్నాయి. విషసర్పాలు సంచరిస్తుండటంతో స్థానికులు భయపడుతున్నారు. ఆవరణంతా నాచు పట్టింది. ఐదు గోదాముల్లో ఒకటే వినియోగంలో ఉంది. అందులో పేదల ఇళ్లకు సంబంధించిన సిమెంటు, ఇనుము ఉన్నాయి. మిగిలినవన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. దీనిపై కార్యదర్శి ఎస్కే గౌస్‌బాషా మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్ నిమిత్తం ఏటా టెండర్లు పిలుస్తామని, ఈ ఏడాది ఎవరూ ముందుకు రాలేదని తెలిపారు. - ఈనాడు, అత్తిలి



గోదాముల చెంత ఏపుగా పెరిగిన తుప్పలు

ఆన్‌లైన్‌లో కేసులు దాఖలు చేయొచ్చు



మాట్లాడుతున్న న్యాయమూర్తి మంగా కుమారి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో కేసులు దాఖలు చేసుకోవచ్చని, ఈ విషయమై అవగాహన కల్పిస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి జడ్జి మంగా కుమారి అన్నారు. ఏలూరు కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాధికార సంస్థ భవన్లో శనివారం న్యాయవాద గుమస్తాలు, న్యాయవాదులకు ఆన్‌లైన్‌లో కేసుల దాఖలు ప్రక్రియపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగా కుమారి మాట్లాడుతూ కక్షిదారులకు మరింత వేగంగా న్యాయ సేవలు అందించేందుకు ఆన్‌లైన్ విధానం దోహదపడుతుందన్నారు. 8వ అదనపు జిల్లా జడ్జి సునీల్‌కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి బుల్లి కృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోనే సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఆళ్ల నానిపై ఛీటింగ్ కేసు

ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని, మరికొందరిపై త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఛీటింగ్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల సార్వత్రిక ఎన్నికల సమయంలో శాంతినగర్ లక్ష్మీకృష్ణ రెసిడెన్సీ అపార్టుమెంట్లో వైకాపా నాయకుడు దిరిశాల వరప్రసాద్ తదితరులతో కలిసి శాంతినగర్‌కు చెందిన అవుటుపల్లి నాగమణి ప్రచారంలో పాల్గొన్నారు. 4వ అంతస్తులో ప్రచారం ముగించుకొని కిందకు దిగేందుకు అందరూ లిఫ్ట్ ఎక్కారు. అది ఫెయిలై కిందకు పడిపోవడంతో అందరూ ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ క్రమంలో నాగమణికి గాయాలు కావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. సచివాలయ వాలంటీర్లు కూడా ఉన్నందున ఎన్నికల సంఘంతో ఇబ్బందులు వస్తాయని విషయాన్ని బయటకు పొక్కనీయలేదు. బాధితురాలు నాగమణికి వైద్య ఖర్చులు పెట్టుకుంటామని, ప్రమాద బీమా వచ్చేలా చేస్తామని, ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకుంటామని అప్పట్లో ఆళ్ల నాని హామీ ఇచ్చారు. తరువాత పట్టించుకోలేదు. నష్టపరిహారం కూడా రాలేదు. బాధితురాలు గట్టిగా అడగగా నాయకులు బెదిరించారు. తరువాత నష్టపరిహారం ఇవ్వకపోగా.. పట్టించుకోక పోవడంతో బాధితురాలు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీసులు శనివారం రాత్రి ఆళ్ల నాని, దిరిశాల వరప్రసాద్, సుధీర్‌బాబు, జీలూఖాన్, కురెళ్ల రాం ప్రసాద్, ప్రైవేటు వైద్యులు సునీల్ సందీప్, లక్ష్మీకృష్ణ రెసిడెన్సీ ప్రెసిడెంట్, సెక్రటరీలపై కేసు నమోదు చేశారు.

1న హ్యాండ్ రోల్‌బాల్ జట్ల ఎంపిక

వీరవాసరం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలిక హ్యాండ్ రోల్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక పోటీలను అక్టోబరు 1న నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి పీఎస్ఎన్ మల్లేశ్వరరావు తెలిపారు. తణుకు పురపాలక ఉద్యానవనంలో పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 80741 53923 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సొమ్ము మున్సిపాలిటీది.. పని కారుమూరి ఇంట్లో..

అయిదేళ్లలో భ్రష్టు పట్టిన పురపాలన: ఆరిమిల్లి



మాట్లాడుతున్న రాధాకృష్ణ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: గత అయిదేళ్ల కాలంలో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పురపాలక సంస్థను తన సొంతానికి వాడుకుని భ్రష్టు పట్టించారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజమెత్తారు. శనివారం స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. పాలక మండలి లేని సమయంలో పురపాలికను తన జేబు సంస్థగా వాడుకున్నారని మండిపడ్డారు. జీతాలు ఒక చోట.. పనులు మరోచోట అన్న చందాన మంత్రి పాలన సాగించారన్నారు. పురపాలక సంఘానికి చెందిన 11 మంది సిబ్బందిని అయిదేళ్ల పాటు తన సొంతానికి వాడుకుని, వారి జీతాలు మాత్రం పురపాలక సంఘంలో చెల్లించడం దుర్మార్గమన్నారు. ఒక్కొక్కరికి రూ.18,000 నుంచి రూ.21 వేల వరకు జీతాలు చెల్లించారన్నారు. అయిదేళ్ల కాలంలో పురపాలక సంఘం నుంచి రూ.1.18 కోట్లు కారుమూరి ఇంట్లో పనిచేసే సిబ్బందికి వెళ్లిందన్నారు. అధికార మదంతో ఎవరూ తనను ప్రశ్నించరని కారుమూరి వ్యవహరించారని విమర్శించారు. అలాగే మాజీ మంత్రి కారుమూరి వద్ద పీఏగా పని చేసిన వ్యక్తితో పాటు మరొకరు కూడా ఇంజినీరింగ్ విభాగంలో ఐదేళ్లపాటు జీతం తీసుకున్నారని వివరించారు. ఇలాంటి దోపిడీలు చేసిన మాజీ మంత్రి తణుకు ప్రజలకు క్షమాపణలు చెప్పి లెంపలు వేసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జట్ల ఎంపిక



అండర్-14, 17 బాస్కెట్‌బాల్ జిల్లా జట్లుతో పీఈటీలు

మార్టేరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం అండర్-14, 17 బాలుర విభాగంలో బాస్కెట్‌బాల్ జిల్లా జట్లు ఎంపిక చేశారు. మార్టేరు ఎస్వీజీ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మల్లేశ్వరరావు హాజరై పర్యవేక్షణ చేశారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేసిన రెండు జట్లు జిల్లా తరఫున ఆడతాయని నిర్వహణ కార్యదర్శి కృష్ణారెడ్డి తెలిపారు. సుమారు 150 మంది క్రీడాకారులు హాజరు కాగా 34 మందిని ఎంపిక చేశారు.

అండర్ 14 విభాగం

ఈశ్వరప్రసాద్(తాడేపల్లిగూడెం), ఛార్లస్ వెస్లీ(కొవ్వలి), జయశ్రీ సూర్యరెడ్డి(మార్టేరు), ప్రశాంత్(ఉల్లంపర్రు), రిషిలీ(భీమవరం), వేదాంత్(తాడేపల్లిగూడెం), సిద్ధు(అల్లంపురం), రాజేష్(నూతురామన్నపాలెం), అనిష్(తాడేపల్లిగూడెం), మురళీశ్రీ ఆనందరెడ్డి(పెనుగొండ), దినేష్(ఏలూరు), లయకర్(భీమవరం)తోపాటు మరో అయిదుగురిని అదనంగా ఎంపిక చేశారు.

అండర్ 17 విభాగం

కిషోర్(పాలకొల్లు), రాకేష్(ఏలూరు), శీరజ్(మార్టేరు), సాంబసూర్య(మార్టేరు), అనిష్(మార్టేరు), ప్రవీణ్(ఏలూరు), జార్జి(మార్టేరు) వరప్రసాద్(ఏలూరు) వంశీ(ఏలూరు), కిరణ్(తణుకు), ధరణిధర్(భీమవరం), సుశాంత్(పెదతాడేపల్లి)తో పాటు అదనంగా మరో ఐదుగురిని ఎంపిక చేశారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

పెదవేగి, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. పెదవేగి మండలం వీరంపాలేనికి చెందిన ఉప్పాల వీరయ్య (52) తన కుమారుడు అనారోగ్యం పాలవడంతో వైద్యం నిమిత్తం అప్పులు చేశారు. కుమారుడికి నయం కాకపోవడంతోపాటు అప్పులు తీర్చే మార్గం లేక ఈ నెల 27న ఇంటి వద్ద పురుగు మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగ్గురు దొంగల అరెస్టు

రూ.24.99 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం



చోరీ సొత్తును పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను అరెస్టుచేసి వారి నుంచి రూ.24.99 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. 277 గ్రాముల బంగారం, 6 కేజీల వెండి ఆభరణాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ప్రదర్శించి వివరాలు వెల్లడించారు. ఈ ఏడాదిలో జిల్లాలోని ఇంద్రపాలెం, పెదపూడి, తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరు, రాజానగరం పోలీసుస్టేషన్ల పరిధిలో ఒక్కోటి చొప్పున నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు వివరించారు. ఆయా కేసుల్లో కాకినాడ రామకృష్ణారావుపేటలో ఉంటున్న ఏలూరు జిల్లా వంగాయగూడెం గాంధీకాలనీకి చెందిన ఇసుకలేటి మోజెస్ (30) ఏ1, రాజమహేంద్రవరం గణేష్‌నగర్‌కి చెందిన ఇసుకలేటి గాంధీ (41) ఏ2, రాజేంద్రనగర్‌కి చెందిన తిపర్తి పురుషోత్తమ రామ్‌కుమార్ (32) ఏ3 ప్రధాన నిందితులుగా ఉన్నారని చెప్పారు. వీరిని శనివారం రామకృష్ణారావుపేటలోని మోజెస్ ఇంటిలో అరెస్టుచేసి చోరీ సొత్తుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన నిందితులు, పాత నేరస్థులైన లైన మోజెస్, గాంధీ వరసకు అన్నదమ్ములని, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో రాత్రివేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని దొంగతనాలు చేస్తారని చెప్పారు. సొత్తును గాంధీకి బావ అయిన రామ్‌కుమార్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించి ఆ సొమ్ముతో జల్సాలు చేస్తారని వెల్లడించారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

ట్రిపుల్ ఐటీలో కార్యశాల

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో శనివారం 'ఇన్నోవేటివ్ సస్టెయినబుల్ గ్లోబల్ ట్రెండ్స్'పై కార్యశాల నిర్వహించారు. ఆచార్యుడు ఆరేపల్లి ఉమామహేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యసించారు. ఇన్‌ఛార్జి డైరెక్టర్ అమరేంద్రకుమార్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కార్యశాలలో మొత్తం 223 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మక శక్తి మరింత పెరుగుతుందన్నారు. దేశ విదేశాల్లో ఉపాధి అవకాశాలు వేగంగా పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆచార్య గోపాలరాజు, శ్రావణి, సునీల్ భగత్, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యవసర సమావేశం ఏర్పాటు చేయండి

జడ్పీ సీఈవోకు వైకాపా జడ్పీటీసీ సభ్యుల విన్నపం

ఏలూరు గ్రామీణ, వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని ఉమ్మడి పశ్చిమ జిల్లా జడ్పీటీసీ సభ్యులు సీఈవో సుబ్బారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ వైకాపా నుంచి ఎన్నికై తెదేపాలో చేరినందున పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఆమెపై అనర్హత వేటు వేయాలని, దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పద్మశ్రీ పదవి నుంచి తొలగించాలని 26 మంది జడ్పీటీసీ సభ్యుల సంతకాలు చేసిన వినతిపత్రాన్ని అయిదుగురు సభ్యులు సీఈవోకు అందజేశారు. అధ్యక్ష పదవికి ఎన్నికైన వారిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నాలుగేళ్ల వరకు అవకాశం లేదని, సభ్యులు అందజేసిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు సమర్పిస్తానని సీఈవో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ చట్టం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

భీమవరం

• భీమవరం • ఉండి

బాధ్యతలు స్వీకరించిన ఏఈలు

గునుపూడి, పాలకోడేరు, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో విద్యుత్తు ఏఈలుగా తోటకూర పెద్దిరాజు, కె.రవికుమార్‌వర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ★ పాలకోడేరు ఏఈగా ఎం.మాధవరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉండిలో పనిచేసిన ఆయన బదిలీపై పాలకోడేరుకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన అప్పారావు వీరవాసరం బదిలీ అయ్యారు.

అబ్కారీ డిపో మేనేజర్‌గా రంగారావు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అబ్కారీ డిపో మేనేజరుగా రంగారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును మర్యాదపూర్వకంగా కలిశారు.

రేపు మండల పరిషత్తు సమావేశం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30న ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎన్.మురళీగంగాధరరావు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ తనిఖీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో 7వ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి శనివారం తనిఖీ చేశారు. డ్రెయిన్ల పక్కన పొదలు, కాలువలో సిల్టును తొలగింపజేయించారు. అక్టోబరు నెల పింఛన్ల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేయాలని వార్డు సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు.



పూర్ణాహుతి సమర్పిస్తున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, ఈవో, భక్తులు

సప్తనదీ జలాలతో శోభాయాత్ర

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సప్తనదీ జలాభిషేక పూర్వక పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఉదయం గంగా, యమున, గోదావరి, కృష్ణా, తుంగభద్ర, కావేరి తదితర నదుల జలాలతో నింపిన కలశాలతో ప్రధాన రహదారి మీదుగా శోభాయాత్ర నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేదమంత్రాల మధ్య అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుడు అనిపెద్ది ఫణిశర్మ, ప్రధానార్చకుడు కాండూరి వెంకటరమణాచార్యులు పర్యవేక్షణలో మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు పూర్ణాహుతి సమర్పించారు.

చెరువు.. నిర్వహణ కరవు!

పల్లెల్లో తప్పని తాగునీటి కష్టాలు



మండల కేంద్రమైన వీరవాసరంలో తూర్పు తాగునీటి చెరువు మొత్తం ఇలా నాచు పువ్వు పేరుకుపోయింది. నెలల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.



రాయకుదురు గ్రామంలో దాదాపు పదేళ్ల కిందట రూ. 50 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన చెరువు ఇది. నాటి నుంచి దీనిని వినియోగించిన దాఖలాలు లేవు.

వీరవాసరం, న్యూస్‌టుడే: భీమవరం నియోజకవర్గ పరిధిలోని పల్లెల్లో తాగునీటి చెరువుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడంలేదు. ఎగువ ప్రాంతాల్లో పంట కాలువల్లో ఆక్వా వ్యర్థాలు కలుస్తుండటంతో జలాలు కుషితమవుతున్నాయి. ఈ జలాలనే చెరువుల్లో నింపడంతో కొద్ది రోజులకే పసర్లెక్కి, రంగు మారి దుర్వాసన వస్తున్నాయి.



నందమూరుగరువులో మరమ్మతులకు గురైన ఫిల్టర్ బెడ్లు

మరమ్మతులతో ఇబ్బందులు

భీమవరం, వీరవాసరం మండలాల పరిధిలో అధికశాతం గ్రామాలకు పంట కాలువల నీరే ఆధారం. వీరవాసరం మండల పరిధిలో 23 పంచాయతీలకు గాను 14 గ్రామాల్లో చెరువులను పంట కాలువల నీటిని నింపి శుద్ధి చేశాక కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. మిగిలిన గ్రామాల్లో బోరు నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు. వీరవాసరం, పెర్కిపాలెం, నందమూరుగరువు, మత్స్యపురిపాలెం, బాలేపల్లి, బొబ్బనపల్లి తదితర గ్రామాల్లో తాగునీటి పథకాలు మరమ్మతులకు గురికావడంతో నీటిని పూర్తిగా శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క చెరువుల నిర్వహణ సరిగా లేకపోవడంతో తూడు, నాచు వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. చెరువుల్లో వ్యర్థాల తొలగింపు, తాగునీటి పథకాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని, రాయకుదురులో చెరువును వినియోగంలోకి తెచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇన్‌ఛార్జి ఏఈ స్వాతి తెలిపారు.

పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు

భీమవరం అర్బన్, పట్టణం, న్యూస్‌టుడే: పార్టీ కోసం పనిచేసే వారికి తెదేపాలో తగిన గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఏపీ పారిశ్రామిక వసతుల సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజును ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దాసరి ఆంజనేయులు, కోళ్ల నాగేశ్వరరావు తదితరులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం, నాయకులు గండి భూషణం, చినఅమిరం నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కోళ్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు. ★ మంతెన రామరాజును జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



రామరాజుకు కలిసి శుభాకాంక్షలు చెబుతున్న తెదేపా నాయకులు

వేంకన్న సేవలో కలెక్టర్

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలో కొలువైన పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామిని కలెక్టర్ నాగరాణి తల్లిదండ్రులు, బంధువులతో కలిసి శనివారం దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి నడింపల్లి బంగార్రాజు పుంగనూరు జాతి ఆవు, దూడలను సమర్పించారు. వాటికి పూజలు నిర్వహించి కలెక్టర్ చేతుల మీదుగా ఆలయ గోశాలకు అందజేశారు. ఆలయ అధ్యక్షుడు కె.వెంకట్రాజు, కార్యదర్శి కె.బాలవెంకటరత్నం, సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.



గోపూజ చేస్తున్న నాగరాణి, కుటుంబ సభ్యులు

ఆలయాల్లో అపచారాలను అరికట్టండి

ఉండి, న్యూస్‌టుడే: హిందూ ఆలయాల్లో జరుగుతున్న అపచారాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఉండి రాజులపేటలోని చెన్నమల్లేశ్వర స్వామి ఆలయం నుంచి ఆ సమితి ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం గోవింద శంఖారావం పాదయాత్ర నిర్వహించారు. చిన్న వంతెన మీదగా పెద్ద వంతెన కూడలి వరకు పాదయాత్రగా వచ్చి మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చలిపతిరావు మాట్లాడుతూ ప్రధాన ఆలయాల్లో గోశాలలు ఏర్పాటుచేయడం ద్వారా ప్రసాదం తయారీలో కల్తీని నివారించవచ్చన్నారు. అనంతరం ఉండిలో వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు ప్రదర్శనగా వెళ్లి పూజలు చేశారు.



ఉండి: మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న భక్తులు

లడ్డూ కల్తీ బాధ్యులను శిక్షించండి

కొణితివాడ, నవుడూరు (వీరవాసరం), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొణితివాడలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. మడుగుపోలవరం లంక గ్రామం నుంచి నవుడూరు జంక్షన్ వరకు నిర్వహించిన ఈ ప్రదర్శనలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగంతో క్యాన్సర్ ముప్పు

వెంప (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి(హైదరాబాద్) వైద్యులు భీమవరం మండలం వెంప, శ్రీరాంపురం, రాజులగరువు గ్రామాలకు చెందిన 300 మందికి శనివారం ఉచితంగా క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు శ్రావణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం ఎక్కువగా ఉందన్నారు. అలాంటి క్యాన్సర్ ముప్పు ఎక్కువని.. ఇక నుంచైనా పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ఎడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పెండేటి భూపతిరాజు, కన్వీనర్ నాగవర్మ, క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు కోరుకొల్లులో శిబిరం

పాలకోడేరు, న్యూస్‌టుడే: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కోరుకొల్లు పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం నిర్వహిస్తున్నట్లు మంతెన వెంకట ప్రహ్లాదరాజు ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మంతెన యోగీంద్రకుమార్(బాబు) తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛత

పాలకోడేరు, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పెన్నాడ బైట్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం చైతన్య ప్రదర్శన నిర్వహించారు. సుమారు 500 మంది విద్యార్థులు కళాశాల నుంచి గొరగనమూడి వరకు ప్రదర్శన నిర్వహించి పరిశుభ్రత, స్వచ్ఛతపై స్థానికులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ కొప్పర్తి సురేశ్, ఎన్ఎస్ఎస్ అధికారులు మనోహర్, కురెళ్ల భాస్కరరావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యమన్నారు.



ప్రదర్శనలో కళాశాల విద్యార్థులు



చిత్రపటం వద్ద డీవైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

భగత్ సింగ్‌కు నివాళి

ఆకివీడు, న్యూస్‌టుడే: భగత్‌సింగ్ జయంతిని ఆకివీడులోని కార్తికేయ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ధైర్య సాహసాలను అధ్యాపకులు, డీవైఎఫ్ఐ నాయకులు విద్యార్థులకు వివరించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గేదెల ధనుష్, నాయకులు డొకల రవితేజ, బొడ్డుపల్లి రాంబాబు, బీవీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరకుల పంపిణీ

భీమవరం సాంస్కృతికం, పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: జనసేన ప్రొటోకాల్ కమిటీ ఛైర్మన్ మల్లినీడి తిరుమలరావు పుట్టినరోజు వేడుకను భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కేకు కోసి అభిమానులకు పంచారు. జనసేన నాయకులు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు, పాలు, పేదలకు బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. భీమవరం మండలం గొల్లవానితిప్పలో 300 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని భీమవరం పట్టణానికి చెందిన స్త్రీలు, ప్రసూతి వైద్య నిపుణులు మేళం జగదీశ్వరి సూచించారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.

కనీస వేతనాల కోసం 30న ధర్నా

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికులకు బకాయిలు లేకుండా వేతనాలు చెల్లించాలని ఏపీ గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. భీమవరం మండలం వెంపలో ఆ సంఘం సమావేశం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల నాయకుడు ఇంజేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	దేవర
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	దేవర
నటరాజ్	దేవర
కిషోర్ స్క్రీన్ 1	దేవర
కిషోర్ స్క్రీన్ 2	దేవర
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	దేవర
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	దేవర
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	దేవర
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	దేవర
విజయలక్ష్మి స్క్రీన్ 1	దేవర

నెలల తరబడి ఆరుబయటే..!

ఉండి, న్యూస్‌టుడే: గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇచ్చే ఇనుమును ఉండి మార్కెట్ యార్డు ఆవరణలో నెలల తరబడి ఆరుబయట వదిలేయడంతో ఎండకు ఎండి.. వానకు తడిసి తుప్పు పడుతోంది. మండల పరిధిలో లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇచ్చే ఇనుమును మార్కెట్ యార్డు ప్రాంగణంలో గోదాముల బయట ఉంచారు. ఇటీవల వర్షాలకు ఆ ప్రాంతంలో నీరు నిలిచిపోయింది. ఇనుము దెబ్బతినకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ అంశంపై డీఈఈ శివరామరాజు స్పందిస్తూ ఆ ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



ఉండి మార్కెట్ యార్డు ఆవరణలో ఇనుప చువ్వల వద్ద నిలిచిన మురుగు

మార్గాల్లో మడుగులు

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: ఉండి నుంచి వెలివర్రు, చిలుకూరు మీదుగా మహదేవపట్నం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి పలుచోట్ల గుంతలతో అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు చిలుకూరు, వెలివర్రు, ఉండి ప్రాంతాల్లో ఈ మార్గం పూర్తిగా ఛిద్రమైపోయింది. భారీ గుంతలు ఏర్పడిన ప్రాంతాలు వాననీటితో నిండి మడుగులను తలపిస్తున్నాయి. రహదారి అంచుల్లో ఆక్రమణల కారణంగా నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని వాహనచోదకులు చెబుతున్నారు. ఆక్రమణల తొలగింపుతో పాటు మురుగు పారుదల వ్యవస్థను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ ఏఈ కె.శ్రీహరిరాజు స్పందిస్తూ అధిక వర్షాలకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని.. త్వరలో పనులు చేపడతామని వివరించారు.



చిలుకూరు - మహదేవపట్నం రహదారి దుస్థితి

జిల్లా రిజిస్ట్రార్‌కు వీడ్కోలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం జిల్లా రిజిస్ట్రార్‌గా పని చేసి ఇటీవల రాజమహేంద్రవరం బదిలీ అయిన ఆర్.సత్యనారాయణకు వీడ్కోలు కార్యక్రమం శనివారం ఆ శాఖ కార్యాలయంలో జరిగింది. విధుల్లో నిబద్ధతతో పని చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు.

ప్రభుత్వ తోడ్పాటు అవసరం

ఉండి, న్యూస్‌టుడే: ఆక్వా రంగ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు అవసరమని చేపల రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నంబూరి వెంకట రామరాజు (తాడినాడ బాబు) పేర్కొన్నారు. ఉండిలో నిర్వహించిన ఇండియా ఇంటర్నేషనల్ ఆక్వా కల్చర్ ఎక్స్‌పో శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆక్వా రంగంలో వస్తున్న మార్పులపై రైతులకు తగిన అవగాహన అవసరమన్నారు. విద్యుత్తు రాయితీ ఇవ్వడంతో పాటు స్వచ్ఛమైన నీరు, నాణ్యమైన మేత, సీడ్ సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు.



మాట్లాడుతున్న వెంకటరామరాజు

కాలువలో పడి వివాహిత మృతి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు కాలువలో పడి వివాహిత మృతి చెందారు. పాలకోడేరు ఎస్సై ఎన్.హరిబాబు కథనం ప్రకారం.. గరగపర్రు గ్రామానికి చెందిన నల్లా సూర్యప్రభావతి (43) దుస్తులు ఉతికేందుకు శుక్రవారం స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఉన్న కాలువ రేవుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయిన ఆమె గల్లంతయ్యారు. ఆమె ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. రేవులో దుస్తులు, ఆమె చెప్పులు ఉండటంతో అనుమానంతో కాలువ వెంబడి గాలించారు. శనివారం మధ్యాహ్నం ఆమె మృతదేహం మహదేవపట్నం-గొల్లలకోడేరు ఛానల్ వద్ద లభ్యమైంది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గోవుల రవాణా అడ్డుకున్న పోలీసులు

ఆకివీడు, న్యూస్‌టుడే: గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తులను కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. శుక్రవారం రాత్రి ఓ లారీలో 8 ఆవులు, 18 గేదెలను ఉండి గ్రామానికి చెందిన ముగ్గురు అక్రమంగా తరలిస్తుండగా ఆకివీడు మండలం చెరుకుమిల్లి కూడలి వద్ద స్థానిక ఆటో చోదకుడు ముక్కు దుర్గారావు అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దుకాణంలో చోరీ

కాళ్ల (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: బొండాడలోని ఓ దుకాణంలో ఈ నెల 26 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి సామగ్రి అపహరించారు. దీనిపై దుకాణ యజమాని గోవాడ వెంకటసుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

భీమవరం వన్‌టౌన్, వీరవాసరం, న్యూస్‌టుడే: కాళ్ల మండలం ఏలూరుపాడులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫ్లెక్సీ తొలగింపు ఘటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో వీరవాసరం, భీమవరం పట్టణాల్లో శనివారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి క్రాంతిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు వైఖరిని ఖండిస్తూ ఈ నెల 30న భీమవరంలో జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

144 సెక్షన్ తొలగించాలని వినతి

గునుపూడి, న్యూస్‌టుడే: ఏలూరుపాడులో ఫ్లెక్సీ వివాదం నేపథ్యంలో విధించిన 144 సెక్షన్, పోలీస్ చట్టం 30లను ఎత్తివేయాలని కోరుతూ దళిత నాయకులు తహసీల్దార్ ఆర్.రాంబాబుకు శనివారం వినతిపత్రం ఇచ్చారు.



గడువులోగా ఇల్లు నిర్మించుకొంటే లబ్ధి

ఉండి, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఉండి ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు పేర్కొన్నారు. పెదపుల్లేరులో సర్పంచి కరణం పార్వతి అధ్యక్షతన 'మన ఇల్లు - మన గౌరవం' సభ శనివారం మధ్యాహ్నం జరిగింది. ఎంపీడీవో ఎస్.రవీంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన వచ్చే ఏడాది మార్చి 31తో ముగుస్తుందని.. ఆ లోపు లబ్ధిదారులంతా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు.

వీరవాసరం, ఆకివీడు, న్యూస్‌టుడే: వీరవాసరం, ఆకివీడు మండలాల్లోని పలు గ్రామాల్లో 'మన ఇల్లు - మన గౌరవం' అవగాహన సభలు నిర్వహించారు. తొలి విడతలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు 2025 మార్చి నెలాఖరు లోపు పనులు పూర్తిచేసుకుంటే బిల్లుల నగదు వారి ఖాతాల్లో జమవుతుందని అధికారులు తెలిపారు. సర్పంచులు, తెదేపా, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.




ఉండి: మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు

ఆటల్లో అదరగొట్టి

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక


ఉండి, న్యూస్‌టుడే: చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నారు ఉండి మండలం నరసింహ రాజపుర (ఎన్నార్పీ) అగ్రహారం పాఠశాల విద్యార్థులు. ఇటీవల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 16 మంది విద్యార్థులు పరుగు, లాంగ్ జంప్, ఖోఖో క్రీడల్లో ప్రతిభ చూపి 14, 17 ఏళ్ల లోపు విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరిలో ఇద్దరు గతంలో రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి పతకాలు అందుకున్నారని ప్రధానోపాధ్యాయుడు ఎంవీ సత్యనారాయణ, పీఈటీ కె.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోటీలకు ఎంపికైన పలువురు విద్యార్థులకు తమ విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను ఇలా వివరించారు.

నిత్యం సాధన




హ్యాండ్‌బాల్‌లో గతంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి పతకాలు అందుకున్నా. నిత్యం 2 గంటల పాటు సాధన చేయడం వల్లే ఇది సాధ్యమైంది. తాజాగా ఖోఖో జిల్లా జట్టుకు ఎంపికయ్యా. ఆ పోటీల్లో విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తా. **- జ్ఞాన ప్రతిభ, 9వ తరగతి**

అయిదు పతకాలు సాధించా



ఇటీవల జరిగిన పోటీల్లో లాంగ్‌జంప్ 100, 200, 600 మీటర్ల విభాగాల్లో తొలి స్థానంలో నిలిచా. నియోజకవర్గ స్థాయి పోటీల్లోనూ రెండు పతకాలు లభించాయి. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా. **- యోగి నాయక్, 9వ తరగతి**

ఉపాధ్యాయుల తోడ్పాటుతో..



విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నా. అండర్-17 విభాగంలో 1,500, 800 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానంలో నిలిచా. అండర్-14 ఖోఖో జిల్లా జట్టుకు ఎంపికయ్యా. క్రీడా సాధనకు ఉపాధ్యాయుల తోడ్పాటు మరువలేనిది. **- శ్యామ్‌కుమార్, 10వ తరగతి**

ఆక్రమణలతో మురుగు సమస్య

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: ఉత్తరపాలెంలో మురుగు కాలువను పూడ్చేసిన ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సీపీఐ ఉండి ప్రాంత కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తరపాలెంలో ముంపులో చిక్కిన వీధులను సీపీఐ నాయకుల బృందం శనివారం పరిశీలించింది. వెంకట్రావు మాట్లాడుతూ కాలువల ఆక్రమణలతో మురుగు ముందుకెళ్లని పరిస్థితి నెలకొందన్నారు. పార్టీ నాయకులు కోన గొల్లయ్య, తమరాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శునకాలకు టీకాలు

గునుపూడి, న్యూస్‌టుడే: ర్యాబిస్ నివారణ దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భీమవరం పశువైద్యశాల ప్రాంగణంలో శునకాలకు ఉచిత టీకాల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పెంపుడు కుక్కలకు ఏటా టీకాలు వేయించడం ద్వారా ర్యాబిస్ బారిన పడకుండా రక్షించుకోవచ్చన్నారు.



నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట



పందిరి రాట వేసి పూజలు చేస్తున్న భక్తులు

దేవీ శరన్నవరాత్రులకు ఏర్పాట్లు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. విగ్రహాలను ఎవరికి నచ్చిన రూపాల్లో వారు తయారు చేయించుకుంటున్నారు. పాలకొల్లు పట్టణంలో పలు చోట్ల దసరా ఉత్సవాల ఏర్పాట్లకు శనివారం పందిరి రాటను వేసి పూజలు చేశారు.

లడ్డూ ప్రసాదం కల్తీపై చర్యలు తీసుకోండి



హిందూ ధర్మ పరిరక్షకుల ప్రదర్శన

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ మండల హిందూ ధర్మ పరిరక్షకుల ఆధ్వర్యంలో స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ● ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా లింగాలవీధి కోదండ రామాలయంలో పూజలు చేశారు.

వైభవ వేంకటేశ్వరస్వామికి విశేష అలంకరణ



నరసాపురం, న్యూస్‌టుడే: వేములదీవి విపడమరలో వైభవ వేంకటేశ్వరస్వామికి శనివారం విశేష అలంకరణ చేశారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన చేశారు.

డీపీవోను కలిసిన కార్యదర్శులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అరుణశ్రీని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు శనివారం కలిశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలా శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను డీపీవోకు వివరించామన్నారు.

యలమంచిలి తహసీల్దార్‌గా పవన్

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి తహసీల్దార్‌గా గ్రంధి పవన్‌కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. భీమవరం మండలం నుంచి బదిలీపై వచ్చిన ఆయన అక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తూ ఇక్కడ తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వచ్చిన ఆయనకు వీఆర్వోల సంఘం అధ్యక్షుడు జి.బుజ్జి, ప్రభాకర్‌రావు తదితరులు స్వాగతం పలికారు.

గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి ఈఈగా వెంకటేశ్వరరావు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గృహ నిర్మాణ సంస్థ డీఈఈగా పనిచేస్తున్న పి.వెంకటేశ్వరరావును ఇన్‌ఛార్జి ఈఈగా శనివారం నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ ఈఈగా పనిచేసిన బీవీ రమణ భీమవరం బదిలీ అయ్యారు.

ఎమ్మెల్యే చొరవతో రహదారికి మరమ్మతులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మల్లవరం పెదలంక మురుగు కాలువ దాటిన తర్వాత మలుపులో కల్వర్టు వద్ద రహదారి నిర్మాణం చేపట్టకుండా వదిలేశారు. దీంతో కొంత మేర రహదారి పాడై గుంతలు పడింది. దీంతో రోడ్డుపై అటుగా వెళ్లేందుకు పాఠశాల బస్సులు, ఆటోలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు, జనసేన నాయకులు ఎమ్మెల్యే నాయకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించారు. పాడైన రహదారిని నల్ల గ్రావెల్‌తో పూడ్చేందుకు చర్యలు చేపట్టారు.



దెబ్బతిన్న రహదారిని గ్రావెల్‌తో పూడ్చుతూ ..

ఖాళీ స్థలాలతో కష్టాలు

• పేరుకుపోతున్న చెత్త, విషసర్పాలతో భయాందోళన



పాలకొల్లు, మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో 31 వార్డుల్లో సుమారు 2,100 ఖాళీ స్థలాలున్నాయి. బంగారు చెర్వుగట్టు, అచ్చుగట్లపాలెం, సూర్యతేజస్‌నగర్, లజపతిరాయ్‌పేట, హౌసింగ్ బోర్డుకాలనీలతో పాటు పట్టణ శివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు అధికంగా ఉన్నాయి. ఈ స్థలాల్లో చెత్త, వ్యర్థాలు పడేసి అధ్వానంగా మారుస్తున్నారు. వీటి కారణంగా దోమలు, దుర్వాసన అధికంగా వస్తుంది. రాత్రి పూట పాములు, విష కీటకాలు రోడ్లపై సంచరిస్తున్నాయి. దీనిపై పురపాలిక అధికారులను 'న్యూస్‌టుడే' సంప్రదించగా స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చామంటున్నారేగాని తర్వాత ఒక్క అడుగు ముందుకేసింది లేదు.

● ఇది బంగారువారి చెర్వుగట్టులోని బోళ్లవారి వీధి. ఇక్కడ ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు చిట్టడవుల్లా పెరిగాయి. ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో ఉన్న ఖాళీ స్థలాలు అన్నింటిదీ ఇదే దుస్థితి. విష సర్పాలు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కురిస్తే మురుగు చేరి చెరువులను తలపిస్తున్నాయి. సమీపంలో నివసించే వారికి ఇదంతా తీరని వ్యథగా మారింది.

● స్థానిక లజపతిరాయ్‌పేట మూడో వీధిలో ఖాళీ స్థలాల్లో చెత్త, వ్యర్థాలు వేయడంతో ఈప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కుక్కలు, పందుల బెడద ఎక్కువైంది. స్థల యజమానులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని పేట వాసులు వాపోతున్నారు.



ఎవరూ పట్టించుకోవడం లేదు

అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదు. స్థల యజమానులు కొనుగోలు చేసి వదిలేశారు. దీంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయి పాములు సంచరిస్తున్నాయి. రాత్రి అయితే పిల్లలు, మహిళలు తిరగడానికి వీలు లేకుండా ఉంటుంది. **- రాజు, 8వ వార్డు**

దుర్వాసన వస్తోంది

స్థానికులు చెత్త, వ్యర్థాలు వేసి అధ్వానంగా తయారు చేస్తున్నారు. దీనికి తోడు వర్షం వచ్చిందంటే దుర్వాసన, దోమలు అధికం అవుతున్నాయి. దీంతో నివసించడానికి వీలు లేకుండా ఉంటుంది. విషసర్పాలు తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. **- నాయుడు, 15వ వార్డు**

స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

మంత్రి నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే భవిత బాగుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక ఏఎస్‌యన్‌యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి రామానాయుడు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సరస్వతీ దేవి, కళాశాల దాత అద్దేపలి సత్యనారాయణమూర్తి విగ్రహాలకు పూలమాల వేసిన మంత్రి మాట్లాడుతూ యువత ఉన్నత చదువులు చదివి దేశానికి రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి, అధ్యాపకులు, పట్టణ సీఐ రజని కుమార్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మంతెన



రామరాజును సత్కరిస్తున్న రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: మంత్రి నిమ్మల రామానాయుడుని ఆయన కార్యాలయంలో జిల్లా తెదేపా అధ్యక్షుడు మంతెన రామరాజు శనివారం కలిశారు. రామరాజుకు ప్రభుత్వం ఇటీవల ఏపీఐఐసీ ఛైర్మన్ పదవి కేటాయించడంతో మర్యాద పూర్వకంగా ఈ బేటీ జరిగింది. ఈ సందర్భంగా రామరాజును మంత్రి రామానాయుడు శాలువ కప్పి అభినందించారు.

త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి: ఎమ్మెల్యే

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2 పథకం కింద గృహాలు మంజూరైన లబ్ధిదారులు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణ పరిధిలో లబ్ధిదారులకు శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి ఈఈ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయకర్

● మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులు రూపొందించిన సామగ్రి ప్రదర్శనను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సారవలో 'మన ఇల్లు మన గౌరవం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో తెదేపా, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు పొత్తూరి రామరాజు, మేకల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటితో మరింత గౌరవం

పాలకొల్లు, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి కుటుంబాలు సొంతిల్లు నిర్మించుకోవడం ద్వారా మరింత గౌరవాన్ని పెంపొందించుకోవచ్చని గృహనిర్మాణ సంస్థ డీఈ రామాయణం త్రిమూర్తులు తెలిపారు. స్థానిక పురపాలక కార్యాలయంలో మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సభలో పాల్గొన్న పురపాలిక కమిషనర్ విజయసారథి మాట్లాడారు. గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గృహనిర్మాణ సంస్థ డీఈ

పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు, న్యూస్‌టుడే: పెనుమంట్ర, పోడూరు మండలాల్లోని గ్రామాల్లో శనివారం మన ఇల్లు, మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్లు రవికుమార్, సయ్యద్ మౌలానా ఫాజిల్ గృహనిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వడలి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో గృహ నిర్మాణ సంస్థ డీఈ ఎంవీఎస్‌వీ గోపాలరాజు మాట్లాడారు.

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత



పెనుగొండ, న్యూస్‌టుడే: స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతని వడలి సర్పంచి కాసాని విజయలక్ష్మి తెలిపారు. శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా వడలి సంపద తయారీ కేంద్రం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి పి.అచ్యుతరామకృష్ణ స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు.

ఫ్లెక్సీల రగడ.. చర్చకు సెలవు..!

నరసాపురం పురపాలక సమావేశం తీరు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పురపాలక సంఘ పాలకవర్గ సమావేశంలో ఫ్లెక్సీల రగడ చోటుచేసుకుంది. ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ అధ్యక్షతన శనివారం పురపాలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండా అంశాలపై చర్చ జరగకుండా వైకాపా కౌన్సిలర్లు అడ్డుకున్నారు. ఇటీవల పట్టణంలో అన్నక్యాంటీన్ వద్ద ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్ల ఫ్లెక్సీలు చించేసి ధ్వంసం చేసిన వారిపై ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్యను ప్రశ్నించారు. ఈ విషయం తేల్చిన తర్వాతనే సమావేశం నిర్వహించాలని వైకాపా కౌన్సిలర్లు, ముందు ఎజెండాపై చర్చించాలని కూటమి పార్టీల కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ పోడియం వద్దకు వెళ్లి పోటాపోటీగా నినాదాలు చేశారు. ఛైర్‌పర్సన్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం వైకాపా కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించారు. దీనిపై ఇప్పటి వరకూ ఎందుకు చర్యలు చేపట్టలేదని, గత సమావేశంలో ఆమోదించిన అభివృద్ధి పనులకు సంబంధించి ఆదేశాలు ఎందుకు ఇవ్వలేదని వైస్‌ఛైర్మన్ కొత్తపల్లి నాని కమిషనర్‌ను ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన దస్త్రాలపై వెంటనే సంతకం చేస్తానని, ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుని వచ్చే సమావేశంలో నివేదిస్తామని కమిషనర్ తెలిపారు. అనంతరం ఆయా వార్డుల్లో సమస్యలపై కౌన్సిలర్లు చర్చిస్తుండగా వైకాపా కౌన్సిలర్లు సమావేశం వాయిదా వేయాలని కోరుతూ ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆమె సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన కూటమి కౌన్సిలర్లు ఇది సిగ్గు.. సిగ్గు సమావేశం మీరే ఏర్పాటు చేయడం, మీరే వాయిదా వేయడమేంటని ప్రశ్నించారు.



ఛైర్‌పర్సన్ పోడియం ముందు బైఠాయించిన వైకాపా కౌన్సిలర్లు

కాస్త ఈ రోడ్డును పట్టించుకోరూ...!

ఆచంట, మార్టేరు, న్యూస్‌టుడే: మార్టేరు - శేషమ్మచెర్వు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆచంట మండలం శేషమ్మచెర్వు వాసులంతా విద్య, వ్యాపార, ఇతర పనులకు మార్టేరు రావాల్సిందే. దీంతో నిత్యం వందలాది మంది ఈ రోడ్డులో ప్రయాణిస్తారు. కాని ఎక్కడికక్కడే గోతులు పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కేవలం తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేయడంతో అవీ కొద్దిరోజులకే పాడవుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ యశ్వంత్ మాట్లాడుతూ రహదారి పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.



పాడైన మార్టేరు- శేషమ్మచెర్వు రహదారి

మొక్కు తీర్చేందుకు పాదయాత్ర

నరసాపురం, న్యూస్‌టుడే: జనసేనాని పవన్ కల్యాణ్ విజయం, కూటమి ప్రభుత్వ ఏర్పాటు కోరుతూ తిరుమల పాదయాత్రగా వెళ్తానని మొక్కుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. తూర్పుతాళ్లుకు చెందిన రావూరి బుజ్జిబాబు మొక్కు తీర్చుకొనేందుకు వేములదీవి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద దీక్ష చేపట్టి ఇరుముడితో శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. ఎమ్మెల్యే నాయకర్ బుజ్జిబాబు వెంట కొంతదూరం నడిచారు.

దాతృత్వాన్ని గౌరవించండి

పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరు వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం మహాజన సభ శనివారం ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పలు విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సొసైటీకి 1.5 కి.మీ. దూరంలో సుమారు 480 గజాల ఖాళీ స్థలాన్ని ఒక దాత సొసైటీకి ఇచ్చారన్నారు. దీనికి సంబంధించి శిలాఫలకాన్ని సంబంధిత స్థలం వద్ద కాకుండా సొసైటీ భవనంపై గతంలో భవన నిర్మాణ దాత శిలాఫలకం వద్ద ఏర్పాటు చేయడం పూర్వ దాతలను అగౌరవపరిచే విధంగా ఉందన్నారు. త్రిసభ్య కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ స్థల శిలాఫలకం, తాత్కాలికంగా పెట్టిన ఫ్లెక్సీలను తొలగించాలని ప్రత్యేకాధికారి శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సభలో సొసైటీ మాజీ అధ్యక్షుడు పాలవలస తులసీరావు, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, సర్పంచి దొమ్మేటి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ కుక్కల సత్యనారాయణ, నీటి సంఘం మాజీ డైరెక్టర్ దాసరి సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేకాధికారికి వినతి పత్రం అందజేస్తున్న సంఘ సభ్యులు

యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: కేపీపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు యూటీఎఫ్ స్వర్ణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు.

ఎక్కడి చెత్తకుప్పలు అక్కడే..!

తూతూమంత్రంగా పారిశుద్ధ్య పనులు

పోడూరు, మార్టేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎటు చూసినా చెత్తకుప్పలు.. మురుగు నిల్వలతో అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. ఆచంట నియోజకవర్గంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలతో పరిస్థితులు మెరుగుపడతాయని అంతా భావించారు. కాని ఈ కార్యక్రమాన్ని సైతం అధికారులు మొక్కుబడి నిర్వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. 17 తేదీ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 1వ తేదీ వరకు రోజూ వారీ షెడ్యూలు ప్రకారం నిర్వహించాలి. అయితే తొలి రెండు రోజులు కార్యక్రమాలు చేసి వదిలేశారు. గ్రామాలకు ఎవరైనా ఉన్నత ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తుంటే తప్ప పారిశుద్ధ్యం గురించి పట్టించుకోవడం లేదు. మార్టేరు పీహెచ్‌సీ ఎదుట, పండితవిల్లూరు పరిధిలో మార్టేరు జగనన్న కాలనీ వద్ద చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. శేషమ్మ చెర్వు నుంచి తూర్పుపాలెం వెళ్లే మార్గంలో నక్కలకాలువ వద్ద, గర్వు గ్రామంలో సేకరించిన చెత్తను రాష్ట్ర రహదారికి చేర్చి గోస్తనీ డ్రెయిన్ వద్ద డంప్ చేస్తున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వారంతా ముక్కు మూసుకుని ముందుకు సాగాల్సి వస్తోంది. అపరిశుభ్ర వాతావరణంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ రాంప్రసాద్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుదలకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



పండితవిల్లూరు పరిధి మార్టేరు జగనన్న కాలనీ వద్ద చెత్త



నక్కల కాలువ వద్ద ఇలా..

అనుమానాస్పదస్థితిలో తాపీ మేస్త్రీ మృతి

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: తాపీ మేస్త్రీ అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన సూరారం ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామానికి చెందిన నాగరాజు(41) ఉపాధి నిమిత్తం 10 రోజుల క్రితం నగరానికి వచ్చి శ్రీకృష్ణానగర్‌లోని ఓ ఇంట్లో అద్దె కుంటున్నాడు. తాపీ మేస్త్రీ పనులు నిర్వహించే ఇతను కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ శనివారం మృతిచెందాడు. ఆస్తమా సమస్యతో ఊపిరాడక చనిపోయి ఉంటాడన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గొలుసు చోరీకి విఫలయత్నం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పొలమూరు శివారు ప్రాంతంలో శనివారం రాత్రి మహిళ మెడలో బంగారం చోరీకి గుర్తు తెలియని వ్యక్తులు విఫలయత్నం చేశారు. భార్యభర్తలు ద్విచక్రవాహనంపై పొలమూరు వైపు వస్తుండగా వెనుక ముగ్గురు ద్విచక్రవాహనంపై వెంబడించి ఆమె మెడలో బంగారం గొలుసు లాగారు. ఈక్రమంలో అదీ తెగి కింద పడిపోవడంతో భయపడిన వారు వేగంగా ముందుకు వెళ్లిపోయారు. వారి కోసం గాలించినా ఆచూకీ లభించలేదు.

భగత్‌సింగ్‌కు నివాళి

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: భగత్‌సింగ్ జయంతి సందర్భంగా స్థానిక జీవీఎస్‌వీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

నిరుపేదలకు కంటి శస్త్రచికిత్సలు

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో 11 మంది వృద్ధులకు కంటి శస్త్రచికిత్సలు శనివారం చేయించారు. వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ మందులు, పండ్లు అందజేశారు.

నాయకుల గృహనిర్బంధం

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజుకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో వీరవాసరంలో నిరసన కార్యక్రమానికి వెళ్తున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేశ్‌ను పట్టణ సీఐ రజనీకుమార్ శనివారం గృహనిర్బంధం చేశారు.

తాడేపల్లిగూడెం

● తాడేపల్లిగూడెం ● తణుకు

విద్యుత్తు ఈఈగా నరసింహమూర్తి



నరసింహమూర్తిని సత్కరిస్తున్న సిబ్బంది

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం డివిజన్ విద్యుత్తు శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్‌గా నరసింహమూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా విజయవాడ నుంచి తాడేపల్లిగూడెం వచ్చారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన పూలే

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: జ్యోతిబాపూలే, సావిత్రిబాయిలు సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేశారని న్యూడెమోక్రసీ నాయకుడు దాన వరప్రసాద్ పేర్కొన్నారు. జ్యోతిబాపూలే సత్యశోధక సమాజ్ స్థాపించి 152 సంవత్సరాలు పూర్తిచేసుకున్న తరుణంలో స్థానిక శేష మహల్ కూడలిలో సంఘ సంస్కర్త సంస్మరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

వరాల వేంకన్నకు ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఈడూరులో కొలువైన వరాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి ప్రత్యేకపూజలు, తోమాల సేవ, అర్చనలు, పూజాదికాలు నిర్వహించారు.

అలరించిన సంగీత కచేరి



గానం చేస్తున్న కళాకారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: రంగస్థల కళాకారుల సంఘం 148వ సభ కార్యక్రమాన్ని పట్టణంలోని వీకర్స్ కాలనీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా సంగీత విద్వాంసుల బృందం సుస్వర నిర్వహించిన సంగీత కచేరీ కళా ప్రియులను అలరించింది. అనంతరం పేద కళాకారిణి ఆర్. లావణ్యకు ఆర్థిక సత్కారం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎస్వీ రమణ పాల్గొన్నారు.

నిలువ నీడ లేక..!

బస్సులు నిలిచే చోట ప్రయాణికుల అవస్థలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

ఏ ఊరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది తాడేపల్లిగూడెం పరిస్థితి. బస్సుల కోసం పడిగాపులు కాసే ప్రయాణికులు, విద్యార్థులకు నిలువ నీడ కరవైంది. విద్య, వాణిజ్య పరంగా నానాటికీ అభివృద్ధి చెందుతున్న పట్టణంలో వర్షం కురిసినా, ఎండ కాసినా నీడ కోసం పరుగులు తీయాల్సిన పరిస్థితి. తణుకు, ఏలూరు రోడ్డు, ఎన్టీఆర్ చౌక్, తాలూకా కూడలి వంటి ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు ఉన్నా సరైన షెల్టర్లు లేవు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన షెల్టర్ల నిర్వహణ లేకపోవడంతో అవి మరుగున పడ్డాయి. ప్రతి రోజు 15 వేల నుంచి 20 వేల మంది ప్రయాణికులు పట్టణం మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. దూర ప్రాంత ప్రయాణికులు పిల్లా పాపలు, సంచులతో నడి రోడ్డుపైనే నిరీక్షించక తప్పడం లేదు. కనీసం తాగేందుకు నీళ్లు, కూర్చునేందుకు బల్లలు లేకపోవడంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రధాన కూడళ్లలో షెల్టర్లు ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



హౌసింగ్‌బోర్డు కూడలిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బస్సు షెల్టర్లను ఏర్పాటు చేశారు. దాని చుట్టూ ఆక్రమణలు పెరిగిపోవడం, మురుగు పేరుకుపోవడంతో ప్రయాణికులు అటు వైపు చూడడమే మానేశారు. నెలల తరబడి నిర్వహణ నోచుకోకపోవడంతో ఉక్కబల్లలు పెట్టి నిర్మించిన షెల్టర్ ఎవ్వరికీ ఉపయోగపడకుండా పోయింది.

అనువైన స్థలాలను పరిశీలించి నిర్మిస్తాం..

ప్రయాణికుల సౌలభ్యం కోసం బస్సు షెల్టర్ల నిర్మాణానికి కృషి చేస్తాం. అనువైన స్థలాలను పరిశీలించి షెల్టర్ల నిర్మాణం చేపడతాం. - ఏసుబాబు, మున్సిపల్ కమిషనర్



ఎన్టీఆర్ చౌక్ ప్రాంతం ఎప్పుడూ ప్రయాణికులతో కిటకిటలాడుతూ ఉంటుంది. విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులు ఇక్కడ బస్సులు, ఆటోల కోసం నిరీక్షిస్తుంటారు. ఈ ప్రాంతంలో బస్సు షెల్టర్ లేకపోవడంతో వారు నానా ఇబ్బందులు పడుతుంటారు. అకస్మాత్తుగా వర్షం పడితే పక్కనున్న దుకాణాల్లోకి పరుగులు పెట్టాల్సి వస్తోంది.

స్థానిక తాలూకా కూడలి వద్ద పరిస్థితి ఇది. కూర్చునేందుకు పూర్తి స్థాయిలో బల్లలు లేకపోవడంతో నడిరోడ్డుపై బస్సుల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండ వచ్చినా వర్షం కురిసినా ఎక్కడ తల దాచుకోవాలో తెలియని పరిస్థితి.



దోమల మందు పిచికారీ

ఈనాడు స్పందన

పెంటపాడు, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. దీనిలో భాగంగా పెంటపాడు బీసీ కాలనీకి చెందిన ఓ మహిళ జ్వరంతో బాధ పడుతుండటంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తే డెంగీ జ్వరంగా నిర్ధారించి వైద్యం అందిస్తున్నారు. ఆమెతో పాటుగా స్థానికంగా ఉంటున్న చాలామంది జ్వరాలతో బాధపడుతున్నారని ఆమె వాపోయారు. దీనికి కారణంగా సమీపంలోని మురుగు, వ్యర్థాలతో నిండిన చెరువే కారణమని వివరించారు. దీనిపై ఈనెల 27న 'ఈనాడు'లో 'ప్రజారోగ్యంపై దోమల దండయాత్ర' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి శోభనకుమార్, వైద్య, ఆరోగ్య సిబ్బంది శనివారం చెరువు పరిసరాలను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి దోమల మందు పిచికారీ చేయించారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది కాలనీలో ఇంటింటికి వెళ్లి జ్వర పీడితుల సర్వే చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మండపాక విద్యార్థులు



ఎంపికైన క్రీడాకారులతో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు

మండపాక (తణుకు గ్రామీణం), న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం గణపవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో మండపాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.వరప్రసాద్, పి. అశోక్‌లు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.మోహన్‌బాబు తెలిపారు. అలాగే ఇటీవల జరిగిన స్విమ్మింగ్, మోడరన్ పెంటథ్లాన్ పోటీల్లో కూడా ఇదే పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపికయ్యారని, ఇప్పటివరకు వివిధ పోటీల్లో 12 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. పాఠశాలలో మైదానం లేకపోయినప్పటికీ క్రీడలపై వారికున్న మక్కువ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రాణించడం అభినందనీయమని తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆత్మకూరి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షిస్తూ రూ.10,000 బహూకరించారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి సత్యవతి



వివరాలు అడుగుతున్న జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్‌శ్రీ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి శనివారం తణుకు, అత్తిలి, పెనుగొండలో ఉన్న వివిధ వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులకు అందిస్తున్న ఆహార, వసతి వైద్య సదుపాయాల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, మరుగు దొడ్లు పరిశీలించి, దస్త్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ఉండాలని, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు అజయ్‌కుమార్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో తనిఖీ .. పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం పెంటపాడు, పరిమెళ్ల గ్రామాల్లోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను శనివారం తాడేపల్లిగూడెం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్య కిరణ్‌శ్రీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను, పలు దస్త్రాలను తనిఖీ చేశారు. వసతి గృహంలోని సమస్యలు, భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, తాడేపల్లిగూడెం లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా ఆదేశాలతో వసతి గృహాల్లో తనిఖీలు చేశామన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి

మంచి ప్రభుత్వాన్ని.. మంచి ముఖ్యమంత్రిని ఎన్నుకున్నాం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలు మంచి ప్రభుత్వం, ముఖ్యమంత్రిని ఎన్నుకున్నారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని వీకర్స్ కాలనీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిందన్నారు. కనీసం జీతాలు చెల్లించే స్థితిలో కూడా ప్రభుత్వం లేకపోయినా.. ఎక్కడా ఇబ్బంది లేకుండా సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా సీసీ రోడ్డు



అత్తిలి పట్టణం, న్యూస్‌టుడే : అత్తిలి మండలం తిరుపతిపురంలో పంచాయతీ కార్యాలయం, సాయిబాబా మందిరం సమీపంలో సీసీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లు పొడవునా పగుళ్లు ఏర్పడటంతో ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక సర్పంచి మణికంఠ వాపోయారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం తమ గ్రామంలో ఒక్క రహదారి కూడా నిర్మించలేదని చెబుతూ ఆయా రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నీటి కాలుష్యం అరికట్టకపోతే ప్రమాదం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో నీటి కాలుష్యం పెరుగుతోందని, దీనిని అరికట్టకపోతే భావి తరాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని దక్షిణాఫ్రికాలోని క్వాజుల్-నాటల్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు జొన్నలగడ్డ శ్రీకాంత్ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ప్రాంగణంలోని నీటి శుద్ధి ప్రక్రియలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి శుద్ధి కోసం అత్యాధునిక ఆక్సీకరణ ప్రక్రియపై యువతరం దృష్టి సారించాలన్నారు. నీళ్లలో హానికరమైన కలుషితాలను తొలగించేందుకు స్థిరమైన, సమర్థమైన పద్ధతులను అందిపుచ్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్యులు, విద్యార్థులు

స్వచ్ఛ గ్రామంగా మార్చుకుందాం



మాట్లాడుతున్న సర్పంచి సత్యనారాయణ

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు సహకరించాలని సర్పంచి పీతల సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం గ్రామంలోని ప్రధాన వీధుల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను పంచాయతీవారు జేసీబీ, ట్రాక్టరు సాయంతో తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచి పీతల సత్యనారాయణ మాట్లాడుతూ రహదారులపై, వీధుల్లోనూ చెత్తను వేయకుండా నేరుగా పంచాయతీ కార్మికులకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. త్వరలో వార్డుబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యర్థాల తొలగింపు.. తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో గెయిల్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ వి.రాజు, ఎన్‌సీసీ అధికారి గణపతి తదితరులు పాల్గొన్నారు.

రఘురామపై కేసు నమోదు చేయాలని నిరసన

అత్తిలి(గ్రామీణం, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గం ఏలూరుపాడులో అంబేడ్కర్ ఫ్లెక్సీ చించేసిన ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజుపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు. శనివారం అత్తిలి బస్టాండు సెంటర్లో అత్తిలి మండల దళిత నాయకుడు బుడితి సుజన్ కుమార్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు.

'అనవసర రాద్ధాంతం'.. అత్తిలి(గ్రామీణం, న్యూస్‌టుడే: రఘురామపై వైకాపా అనుచరులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అత్తిలికి చెందిన దిరిశాల మునేశ్వరరావు, బడేటి శ్రీను, ప్రసాద్‌లు శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అంబేడ్కర్ చిత్రపటం యాదృచ్ఛికంగా తొలగించారని, దీనిపై కేసులు పెట్టి ఆందోళన చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. రఘురామకు అంబేడ్కర్ అన్నా, దళితులన్నా అమితమైన గౌరవమన్నారు.

దేవుడితో ఆటలు మంచిది కాదు: కారుమూరి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: రాజకీయ పబ్బం గడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని వాడుకున్నారని, తగిన శిక్ష ఆ ఏడుకొండల వాడే వేస్తాడని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆధారాలు లేకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధమైన ఆరోపణలు చేయడం బాధాకరమని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు అన్నపూర్ణా దేవి, సూర్య, బలరామకృష్ణ, రామరాజు, అన్సారీ, కనకదుర్గ, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

విష ప్రచారం తగదు.. తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూపై ఎన్డీయే ప్రభుత్వం విష ప్రచారం చేయడం తగదని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక కేఎన్ రోడ్డులో పాదయాత్ర నిర్వహించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవడం మంచిది కాదన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రతీ అంశాన్ని గమనిస్తున్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అనంతరం ఆర్టీసీ డిపో ఎదుట ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భగత్‌సింగ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం



వేల్పూరులో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్య సముపార్జనతో పాటు సోషలిస్టు సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక వంకా సత్యనారాయణ సురాజ్య భవన్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తణుకు పట్టణ కార్యదర్శి బి నాగరాజు, ఎస్.పుష్ప కుమారి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

● స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అర్పించిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సీపీఎం గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు, సీనియర్ నాయకులు అంబటి రామకృష్ణ అన్నారు. వేల్పూరు సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

● సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బ్యాంక్ కాలనీ కార్యాలయం వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వాలిహా, భాస్కరరావు, చలపతిరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అధ్యాపకులు, విద్యార్థులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.నాగవేణి, అధ్యాపకులు శ్రీనివాసరావు, టి.నాగభవాని తదితరులు పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారు ఇల్లు నిర్మించుకుంటే మేలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం గ్రామీణ మండలంలో గత ప్రభుత్వ హయాంలో పూర్తికాని నిర్మాణాలు త్వరిత గతిన లబ్ధిదారులు పూర్తి చేసుకుంటే మేలని తాడేపల్లిగూడెం గృహనిర్మాణ సంస్థ సహాయ ఇంజినీరు వైవీ వెంకట్రావు అన్నారు. శనివారం మండలంలోని అన్ని పంచాయతీల్లో దీనిపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తికాని లబ్ధిదారుల వివరాలు ఆయా పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విశ్వనాథ్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు

సరళాదేవికి అక్కినేని పురస్కారం



అవార్డు అందుకుంటున్న వావిలాల దంపతులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణానికి చెందిన వావిలాల సరళాదేవికి అక్కినేని పురస్కారం దక్కినట్లు శనివారం ఆమె ఓ ప్రకటనలో తెలిపారు. సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన త్యాగరాయ గాన సభ నందు ముఖ్య అతిథులుగా పూర్వ ఐఏఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ డా. సి.రామకృష్ణ, డా.రామరాజు శ్రీనివాస్‌ల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నట్లు శనివారం ఆమె తెలిపారు. ఉభయ రాష్ట్రాల్లో అయిదుగురిని ఎంపిక చేశారని తెలిపారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళగా తనను ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందించారని తెలిపారు.

పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : పెంపుడు జంతువులకు యాంటీ ర్యాబిస్ టీకాలు తప్పనిసరిగా వేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ అన్నారు. శనివారం ప్రపంచ ర్యాబిస్ దినం సందర్భంగా అత్తిలి పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో 32 పెంపుడు జంతువులకు టీకాలు చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ యాంటీ ర్యాబిస్ టీకాలు జిల్లా వ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ తరపున అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద, వెటర్నరీ ఆసుపత్రులు, గ్రామీణ ఆసుపత్రుల వద్ద ఉచితంగా టీకా వేస్తున్నామన్నారు. అత్తిలి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు నరసింహారావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ అత్తిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీకాలపై అవగాహన కల్పించారు.

క్రీడా దుస్తులు అందజేత

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇరగవరం మండల రేలంగి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అదే పాఠశాలలో 1988-89 సంవత్సర పదో తరగతి పూర్వ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి క్రీడా దుస్తులను అందజేశారు. పూర్వ విద్యార్థులు చేగొండి హరిబాబు, శిరిగినీడి గాంధీ చేతుల మీదుగా శనివారం దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులను చక్కని క్రీడాకారులుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.అప్పారావు, సుమలతలను అభినందించారు. క్రీడా దుస్తులు అందించిన పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

కొఠారీ వజ్రాలు, ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

అత్తిలి(గ్రామీణం, న్యూస్‌టుడే : తణుకులోని హోటల్ చిట్టూరి హెరిటేజ్‌లో చెన్నై వారి కొఠారి డైమండ్స్, ఆభరణాల ప్రదర్శన, అమ్మకాలు శనివారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో లేటెస్ట్ మోడల్స్‌లో వజ్రాభరణాలు, గాజులు మరెన్నో రకాల ఆభరణాలు ప్రదర్శనలో ఉంచారు. ఆదివారంతో ఆభరణాల ప్రదర్శన ముగుస్తుందని సంస్థ అధినేత శ్రీజస్ కొఠారి తెలిపారు.



మంతెన రామరాజును సత్కరిస్తున్న రాధాకృష్ణ, నాయకులు

రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుకుందాం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మార్చుకుందామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం స్థానిక భోగవల్లి బాపయ్య అన్నపూర్ణమ్మ కాకతీయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రాధాకృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే ముళ్లపూడి వెంకట కృష్ణారావు పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారన్నారు. గత వైకాపా పాలనలో వివిధ శాఖల్లో నిధులు దుర్వినియోగం చేసి దుర్మార్గపు పాలన సాగించారని, దీంతో గ్రామాల్లో రహదారులు పరిస్థితి దయనీయం మారిందని మండిపడ్డారు. అక్టోబర్ నెలలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు కానుందని, ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసి రాష్ట్రంలోనే తణుకు నియోజక వర్గాన్ని మొదటి స్థానంలో నిలిపే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంతెన రామరాజును సాలువాతో సత్కరించారు.



లబ్ధిదారుల ఇంటి స్థలాల పత్రాలు పరిశీలిస్తున్న తహసీల్దార్ వంశీ

అత్తిలిలో 'మన ఇల్లు.. మన గౌరవం'

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమాన్ని శనివారం అత్తిలి పంచాయతీ కార్యాలయంలో గృహనిర్మాణ సంస్థ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దశిక వంశీ మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు, ఎంపీడీవో రామారావు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.